నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 21-2-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:160 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

మన నావికాబలమ్మును
గని నంతట రాష్ట్రపతిగ కన్విన్సగుచున్
ఘనమతియగు ముర్ముజీ
తన సంతసమును దెలిపెను తాదాత్మ్యముతోన్ !!

(విశాఖ పట్నం లో జరిగిన నావికాదళాల ప్రదర్శనలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మన నావికా దళ బల ప్రదర్శనకు ముగ్ధులై ఎంతో ప్రశంసించారు.)

-రాధశ్రీ
సెల్:9494481210

మరక

ఉచితాలపైన కోర్టు
ఉరిమి చూపే ఆగ్రహం
ప్రభుత్వాలు ఇకనైనా
పాటిస్తయా నిగ్రహం.
ఉన్నదంతా హామీలకే
ఊడ్చితెవరు నచ్చరిక
అభివృద్ధికి నిధులెట్లని
అడిగి చేసే హెచ్చరిక

-వేల్పుల నారాయణ
9440433475

ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు : మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయు ధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు.

తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ మాదకద్రవ్యాల మహమ్మా రిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం: సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (ఎశ్రీజీనిణజీనిజీ అఓ ఖీవలజీనిబిష్ణ ఖీవటటఎ) సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు.

ఐ సమ్మిట్‌లో పాల్గొన్న సీఎం..

ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు.

ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు.

భారత్ అలాంటి తప్పిదం చేయొద్దు..

ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్..

ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలి..

స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.

భారత్ నాయకత్వం వహించాలి..

సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఆధ్యాత్మిక వీరుల విగ్రహాలను నిర్మించడానికి ప్రభుత్వం, జీహెచ్ఎంసి అనుమతి ఇవ్వాలి

-ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో భారీ ర్యాలీ

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే మరియు బిజెపి సీనియర్ నాయకుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో రామంతపూర్‌లో భారీ ర్యాలీ ఈ భూమి యొక్క సాంస్కృతిక, దేశభక్తి, ఆధ్యాత్మిక వీరుల విగ్రహాలను నిర్మించడానికి ప్రభుత్వం మరియు జిహెచ్ఎంసి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీకి నాయకత్వం వహించారు. నిజాం పాలన మరియు రజాకర్ దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బిజెపి ప్రస్తుత తరం మరియు భవిష్యత్తు తరానికి సామాజిక సంస్కర్తలు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర మరియు త్యాగాలను తెలుసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, సంత సేవాళ్ళు, ధన్వంతరి, పివి నరసింహారావు, అటల్‌బిహారి వాజ్‌పేయి, భీష్మ, పాండుగ సాయిన్న విగ్రహాలకు పూలమాలలు వేశారు. సాంస్కృతిక వీరుల బోధనలను అనుసరిస్తామని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు. వేలాది మంది వీరుల చిత్రపటాలను మోసుకెళ్లారు.

చట్నీస్‌లో పేలుడు.. పరుగులు తీసిన కస్టమర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 20: ఎల్బీ నగర్‌లోని చట్నీస్ హోటల్‌లోశుక్రవారం పేలుడు సంభవిం చింది. హోటల్‌లో ఇడ్లీ స్టీమర్ ఒక్కసారిగా పేలడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పెద్దఎ త్తున పేలుడు శబ్దం రావడంతో హోటల్‌కు వచ్చిన కస్టమర్లు, సిబ్బంది భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో హోటల్ లో పనిచేస్తున్న వారిలో ఒకరి తలకు బలమైన గాయమైంది. మరో ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాల య్యా యి. వారందరినీ వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ ఘటనపై చట్నీస్ హోటల్ యాజమాన్యం ఏవిధమైన అధికా రిక ప్రకటన ఇవ్వకుండా, విషయ న్ని గోప్యంగా ఉంచుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎల్బీ నగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. పేలుడు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేలుడు కుగల కారణాలపై పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. ఈ ఘటనతో హోటల్ సిబ్బంది, స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

నాంపల్లి సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు..

హైదరాబాద్, ఫిబ్రవరి 20: నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు వచ్చింది. శుక్రవారం కోర్టు సిబ్బందికి ఈ మెయిల్ ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. దీంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లకు కోర్టు సిబ్బంది సమాచారం అందించారు. వారంతా కోర్టు వద్దకు చేరుకుని.. ప్రాంగణంలో న్యాయవాదులు, కక్షిదారులను ఆగమేఘాల మీద బయటకు పంపారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోంది. కోర్టులో బాంబు అమర్చామని.. దీనికి టైమ్ సైతం సెట్ చేశామని.. అది పేలబోతు ందంటూ దుండగులు ఈ మెయిల్ ద్వారా సిబ్బందిని బెదిరించారు. దాంతో పోలీసులు కోర్టు ప్రాంగణంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు.

మరో వైపు ఫిబ్రవరి 18వ తేదీ తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడ ఎటు వంటి బాంబు ఆచూకీ లభ్యం కాలేదు.

ఇవి నకిలీ బెది రింపులుగా పోలీసులు నిర్ధారిం చారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మె యిల్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఫోన్ కాల్స్, ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయినే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతలోనే కొన్ని గంటల వ్యవధిలోనే మళ్లీ బెదిరింపు ఫోన్ కాల్ రావడంపై కోర్టులో న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కర్రెగుట్టల్లో ఐఈడీ బాంబు పేలి జవాన్‌కు గాయాలు

ములుగు, ఫిబ్రవరి 20: జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పామునూరు సమీపంలోని కర్రెగుట్టలో జవానులు సెర్చ్ అపరేషన్ చేస్తుండగా ఐఈడీ బాంబు పేలి జవానుకు గాయాలయ్యాయి . సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

కర్రెగుట్టల్లోని పామునూరు, జెల్లా గ్రామాల సమీపంలో 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బృందాలు శుక్రవారం సెర్చ్ అపరేషన్ నిర్వహించాయి.

ప్రమాదవశాత్తు ఐఈడీ బాంబు పేలి నవజీత్ అనే జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పోలీసు బృందాలు పామూనూరు నుంచి జెల్లా గ్రామానికి రోడ్డు వేసే క్రమంలో 11 ఐఈడీ బాంబులను గుర్తించి నిర్వీర్యం చేశారు.

12 వ బాంబును గుర్తించి నిర్వర్యం చేసే క్రమంలో పేలి ఈ ప్రమాదం జరిగింది. జవాన్ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటినా వెంకటాపురం తరలించి హెలికాప్టర్‌లో మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు.

హైదరాబాద్ అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 20: అమీర్‌పేటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మైత్రివనంలోని నీలగిరి బ్లాక్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. ప్రమాదం సంభవించిన భవనం నాలుగో అంతస్తులోని ఓ ఇన్‌స్టిట్యూట్‌లో కొందరు విద్యార్థులు చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నిచ్చెన సహాయంతో విద్యార్థులను అతి కష్టం మీద బయటకు తీసుకువచ్చారు అగ్నిమాపక సిబ్బంది.

మరోవైపు మంటల్ని అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మంటల కారణంగా భవనమంతా దట్టమైన పొగ అలుముకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. విద్యుత్ సరఫరాను నిలిపివేసి ప్రమాదం మరింత తీవ్రం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు.. ఏడుగురు మృతి



అహ్మదాబాద్, ఫిబ్రవరి 20: ఘాట్ రోడ్డులో ఒక కారును లారీ ఢీకొట్టింది. అదుపుతప్పిన ఆ కారు ఆగి ఉన్న మరో లారీని ఢీకొట్టింది. ఆ కారులో ప్రయాణించిన ఏడుగురు వ్యక్తులు ఈ ప్రమాదంలో మరణించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. గుజరాత్‌లోని వాన్సాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో కర్పాడలోని కుంభ్‌ఘాట్ రోడ్డులో వేగంగా వెళ్తున్న కారును ఒక లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. అదుపుతప్పిన ఆ కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఆ కారు నుజ్జునుజ్జు అయ్యింది.

కాగా, కారులో ప్రయాణించిన ఏడుగురిలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రికి తరలించగా మరో ఇద్దరు అక్కడ చనిపోయారు. మరణించిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు.

మరోవైపు మృతులను అంబాజంగిల్ గ్రామానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. నానా పోండాకు కారులో వారు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

గుట్టలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు.. మత్స్యావతారంలో దర్శనమిచ్చిన స్వామివారు

యాదాద్రి ఫిబ్రవరి 20: మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసిం హ స్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు.

దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రాభరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్చరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు పాల్గొన్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో
సామిత్రి పబ్లికేషన్స్, విశాఖ సంస్కృతి మాసపత్రిక,
శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో

విశాఖ సంస్కృతి

ప్రముఖ రచయిత
శ్రీ కూర చిదంబరం రచించిన
"సమీక్షా సౌరభాలు"
&
సమీక్షా సుమమాలిక
పుస్తకావిష్కరణ

శ్రీ కూర శంకరయ్య, శ్రీమతి లలితమ్మ స్మారక
కథా పురస్కారము-2025 ప్రదానము

తేది : 28-02-2026 శనివారం సా॥ 5-30 గం॥లకు
వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం, మొదటి అంతస్తు, హైదరాబాద్

ముఖ్య అతిథి, అధ్యక్ష : డా॥ కె.వి.రమణాచారి గారు, ఐ.ఎ.ఎస్. (రిటైర్డ్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు
సభాధ్యక్షులు : శ్రీ బైసా దేవదాసు గారు,
సంపాదకులు, నేటి నిజం దినపత్రిక
విశిష్ట అతిథి : శ్రీ ఏనుగు నర్సింహారెడ్డి గారు, ఐ.ఎ.ఎస్.
సందాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ
ఆత్మీయ అతిథి : శ్రీ అనుముల బాబురావు గారు, కేఫే నిలోఫర్, అధినేత
గౌరవ అతిథులు : సుప్రసిద్ధ సాహితీ వేత్తలు :
శ్రీ విహారి గారు, (జె.ఎస్.మూర్తి) ప్రముఖ రచయిత
శ్రీ సుధామ గారు, 'ఓసారి చూడండి' వాట్సప్ ప్రసార సంచిక, వ్యవస్థాపకులు
శ్రీ సింహ ప్రసాద్ గారు, ప్రముఖ రచయిత
సమీక్షా సౌరభాలు అంకితం : కీ.శే. శ్రీ తంగిరాల చక్రవర్తి గారి దివ్యస్మృతికి

కథా పురస్కారము 2025 : ప్రథమ బహుమతి : శ్రీ రామా చంద్రమౌళి గారు - "నిర్వాణ" కథలు
ప్రోత్సాహక బహుమతి : శ్రీమతి లలితా వర్మ గారు - "ఆకుముక్కాలు" కథలు

సమన్వయం : శ్రీ శిరేల సన్యాసిరావు గారు - సంపాదకులు, విశాఖ సంస్కృతి మాసపత్రిక
శ్రీ రఘుశ్రీ గారు - సెక్రటరీ, మానస ఆర్ట్ థియేటర్స్

బండారుపల్లి రామచంద్రరావు, అధ్యక్షులు, మానస
సామిత్రి పబ్లికేషన్స్
శిరేల సన్యాసిరావు, విశాఖ సంస్కృతి
డా॥ లలితావాణి, కార్యదర్శి, మానస

బహుభాషా విద్యపై యువత దృష్టి పెట్టాలి !

(21 ఫిబ్రవరి "అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం" సందర్భంగా)

ప్రజలను ఏకం చేసే బలమైన సాధనం భాష మాత్రమే. ప్రపంచ ప్రజలను ఏకం చేస్తూ, ప్రజలతో విడదీయరాని బంధాన్ని భాష పెనవేసుకున్నది. భాష ఆ ప్రాంత సంస్కృతికి అద్దం పడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 8,324 భాషలు ఉన్నాయని, అందులో 7,000 భాషలు నేటికీ వినియోగంలో ఉన్నాయని యునెస్కో అధ్యయనం వెల్లడించింది. వీటిలో దాదాపు 43 శాతం భాషలు అంతరించే స్థితిలో, 40 శాతం భాషసల్లో విద్యాబోధన జరగడం లేదు, కొన్నింటికి లిపి కూడా లేకపోవడం గమనార్హం. సువిశాల భారతంలో రాజ్యాంగ పరంగా 22 అధికార భాషలు ఉండగా, మాట్లాడే భాషలు/యాసలు 1,600ల వరకు ఉన్నాయి. ఇలాంటి భాషా వైవిధ్యత కు పుట్టినిల్లుగా ఉన్న భారతం భాషా వారసత్వ కేంద్రంగా భాసిల్లుతున్నది. ప్రతి రెండు వారాలకు ఒక భాష అంతరించిపోతున్నట్లు యునెస్కో వెల్లడించడం విచారకరం. ప్రతి మాతృ భాషను తల్లిలా కాపాడుకోవడం మన కనీస ధర్మం.

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం-2026:

ప్రపంచ భాషలను కాపాడుకోవడం, వినియోగంలోకి తేవడం, అంతరించిపోకుండా చూసుకోవడం లాంటి లక్ష్యాలతో ప్రతి ఏట 21 ఫిబ్రవరిన ఐరాస సభ్య దేశాలు "అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ మదర్ లాంగ్వేజ్ డే" పాటించడం 1999 నుంచి ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం-2026 ఇతివృత్తంగా "బహుభాషా విద్యపై యువత గళమెత్తాలి" అనే అంశాన్ని తీసుకొని విస్తృతమైన ప్రచారం చేస్తున్నారు. భాషా వైవిధ్యం, బహుభాషావాదాన్ని ప్రోత్సహించడం లాంటి ప్రాధాన్యతలతో గత 26 ఏండ్లుగా ఐరాస నాయకత్వంలో భాషా పరిరక్షణ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రపంచ భాషా పరిరక్షణ చర్యల్లో భాగంగా 2022-32 దశాబ్దాన్ని "అంతర్జాతీయ స్వదేశీ (గిరిజన) భాషల దశాబ్దం"గా ప్రకటించిన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నది ఐరాస.

బంగ్లాదేశ్‌లో మాతృభాష ఉద్యమం-1952 :

1947లో సువిశాల భారత విభజన సమయంలో వెస్ట్ (బంగ్లాదేశ్) పాకిస్థాన్, ఈస్ట్ పాకిస్థాన్‌లు విడిపోయి ఒకే పాకిస్థాన్‌గా ఏర్పడ్డ విషయం మనకు తెలిసిందే. నాటి పాక్ ప్రభుత్వం రెండు ప్రాంతాలకు ఉర్దూ ఏకైక అధికారిక భాషగా నిర్ణయించడంతో బంగ్లా మాతృభాష మాట్లాడే ప్రజలు నిరసన ప్రదర్శనలు చేయడంతో 21 ఫిబ్రవరి 1952న పోలీసు జరిపిన కాల్పుల్లో నలుగురు మరణించడం జరిగింది. మాతృభాష పరిరక్షణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏట 21 ఫిబ్రవరిన "అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం" నిర్వహించుకోవడం 1999 నుంచి ఆనవాయితీగా మారింది.

మాతృభాష ప్రాముఖ్యత:

అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం వేదికగా భాషాభివృద్ధి సదస్సులు, బహుభాషావాదాన్ని ప్రోత్సహించడం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం, భాషలు అంతరించకుండా జాగ్రత్త పడటం, భాషా పోషకులను గుర్తించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. మాతృభాషలో చదివితే సులభంగా నేర్చుకోవడం, సృజనాత్మకతను ప్రదర్శించడం జరుగుతుంది. మాతృభాషతో ప్రజల్లో సమ్మిళిత ఐక్యత, సామాజిక-భావోద్వేగ అభివృద్ధి, సాంస్కృతిక గుర్తింపు, లింగ సమానత్వం, విలక్షణ ఆలోచనలతో ఆవిష్కరణలు, విషయ పరిజ్ఞానం లాంటివి పెరుగుతాయని మనకు తెలుసు. నేడు దాదాపు 40 శాతం విద్యార్థులు మాతృభాషను వదిలి ఇతర భాషల్లో విద్యాభ్యాసం చేయడం చూస్తున్నాం.

మాతృభాష అమ్మ రొమ్ముపాలంత తియ్యన. మాతృభాషను చులకన చేస్తే అమ్మను హేళన చేసినట్లే. మాతృభాషను గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవడం, మాతృభాషలో విద్యాభ్యాసం చేయడం, మాతృభాష అభివృద్ధికి ఆజ్యం పోయడం లాంటివి నిరంతరం జరుగుతూనే ఉండాలి. మాతృభాషలో మాట్లాడితేనే చిన్న చూపు చూసే విపరీతమైన బుద్ధులు పుట్టుకురావడం సోచనీయం. "ప్రపంచ భాషలందు మాతృభాష లెస్స" అంటూ నినాదాలు చేద్దాం. మాతృభాషను ఆత్మగా గౌరవిద్దాం, అమ్మ ముచ్చట్లను తేనె మూటలుగా ఆదరిద్దాం.

-ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

మానవ కేంద్రీకృత మేధస్సు తదుపరి హద్దులను నిర్దేశిస్తున్న అంతర్జాతీయ స్థాయి ఏఐ నాయకులు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: న్యూఢిల్లీలోని భారత మండపంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ప్రారంభించిన ఇండియా ఏఐ సమ్మిట్-2026 అద్భుతమైన చర్చలకు వేదికైంది. కృత్రిమ మేధ కేవలం ఒక సాంకేతిక విప్లవం గానే కాక.. ఆర్థిక వ్యవస్థలను, సమాజాన్ని, మానవ జీవన గమనాన్ని మార్చే శక్తిమంతమైన సాధనమని ఈ సదస్సులోని రెండు కీలక ప్రసంగాలు స్పష్టం చేశాయి.

ఏఐ సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తీరుని, దానితో ముడిపడున్న బాధ్యతను గుర్తుచేస్తూ యూకే మాజీ ప్రధాన మంత్రి రిషి సునాక్ ప్రసంగాన్ని ప్రారంభించారు. బ్లెచ్లీ పార్క్‌లో జరిగిన తొలి ఏఐ సేఫ్టీ సమ్మిట్‌ను ప్రస్తావిస్తూ.. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వటం కీలకమని స్పష్టం చేశారు.

"కృత్రిమ మేధ ఎన్నో పనులు చేయగలదు" కానీ "మనిషి అనుభూతిలోని అద్భుతాన్ని ఎప్పటికీ భర్తీ చేయలేదు" అని ఆయన తెలిపారు. అయినా దాని పరివర్తనా శక్తి అపూర్వమైనదని స్పష్టం చేశారు. 100 మిలియన్ల వినియోగదారులను చేరేందుకు టెలిఫోన్‌కు 75 ఏళ్లు పడితే, కేవలం రెండు నెలల్లోనే అంతమంది వినియోగదారులను చేరుకున్న చాట్‌జీపీటీ ప్రస్థానమే ఇందుకు నిదర్శనం. ఇంతటి మార్పు చరిత్రను తిరగరాస్తోంది.

ప్రపంచ స్థాయి పరివర్తనలో భారతదేశ విశిష్ట స్థానాన్ని సునాక్ ప్రస్తావిస్తూ.. ఆధార్, యూపీఐ, హెల్త్ అకౌంట్స్ వంటి డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలతో 140 కోట్ల మంది ప్రజలకు ఏఐ సేవలను విస్తరించేందుకు బలమైన వ్యవస్థలను భారత్ నిర్మించుకుందన్నారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థ, పెరుగుతున్న యూనికార్న్ కంపెనీలు, సర్వం ఏఐ వంటి ఆవిష్కరణలను ఉదహరిస్తూ.. ఏఐ రంగంలో "అసలైన పోటీ" కొత్త సాంకేతికతను కనుగొనటం కాదని, ఆ సాంకేతికతను సామాన్యులకు చేరవేయటంలో ఉందని భారత్ నిరూపించినట్లు

ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ సవాళ్లను ప్రస్తావిస్తూ.. ఆహార భద్రత నుంచి ఆరోగ్య సంరక్షణ, విద్యా రంగంలోని అంతరాలకు ఏఐ పరిష్కారాలను చూపుతుందని సునాక్ అన్నారు. రైతులకు సాధికారత కల్పించటం, మాతృత్వ ఆరోగ్య సంరక్షణకు మద్దతి వ్వటం, వ్యక్తిగతంగా విద్యను అభ్యసించే వెసులుబాటు కల్పించటం ద్వారా మానవాళికి బలమైన వ్యవస్థను నిర్మించి, గతంలో ఎన్నడూలేని విధంగా సమాన అవకాశాలను సృష్టించే సామర్థ్యం ఏఐకి ఉందని ఆయన వెల్లడించారు.

స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఏఐ, న్యూరో సైన్స్, ఫిజిక్స్ విభాగాల ప్రొఫెసర్ సూర్య గంగూలీ మాట్లాడుతూ.. భవిష్యత్ మేధస్సుపై శాస్త్రీయ రోడ్‌మ్యాప్‌ను అందించి, ఈ సదస్సును సాంకేతికత పరంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు.

ఒక ఆసక్తికరమైన వైరుధ్యాన్ని గంగూలీ ఎత్తి చూపారు. 'కృత్రిమ మేధ వ్యవస్థ ఎంత వేగంగా అభివృద్ధి చెందినా... అవి ఎలా పనిచేస్తాయనే ప్రాథమిక అవగాహన మనకు లేదు. అదే సమయంలో 500 మిలియన్ ఏళ్ల పరిణామ క్రమంలో రూపుదిద్దుకున్న మానవ మెదడు.. డేటా వినియోగంలోనూ, శక్తి సామర్థ్యంలోనూ ఆధునిక ఏఐ కంటే మెరుగ్గా ఉంది' అన్నారు.

కృత్రిమ మేధస్సును తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు మూడు ప్రధాన మార్గాలను ఆయన ప్రతిపాదించారు. అవి: డేటా సామర్థ్యం, శక్తి సామర్థ్యం, మెదడు, యంత్రాల అనుసంధానం.

డేటా సామర్థ్యంపై కొత్త సిద్ధాంతపరమైన పురోగతి ద్వారా ఏఐ పనితీరుని నిర్దేశించే న్యూరల్ స్కేలింగ్ చట్టాల వెనకున్న అసలు కారణాలను గంగూలీ వివరించారు. ఇవి చాలా కాలంగా వాడుకలో ఉన్నప్పటికీ, వాటి పనితీరుపై స్పష్టత లేదని చెప్పారు. ఆయన బృందం చేసిన తాజా పరిశోధన ప్రకారం.. సరైన డేటాను ఎంచుకోవటం ద్వారా వేగంగా నేర్చుకోవచ్చు. దీనివల్ల నెమ్మదిగా సాగే ప్రక్రియ వేగంగా వృద్ధి చెందుతుంది.

శక్తి సామర్థ్యం గురించి వివరిస్తూ.. మానవ మెదడు వినియోగించే 20 వాట్ల విద్యుత్తును, లక్షల వాట్ల శక్తి అవసరమయ్యే ప్రస్తుత ఏఐ వ్యవస్థలతో పోల్చారు. భౌతిక నియమాలకనుగుణంగా జీవశాస్త్రం గణనను ఎలా నిర్వహిస్తుందో అధ్యయనం చేయటం ద్వారా టెక్నాలజీ స్టాక్‌ను అల్గారిథమ్స్ నుంచి క్వాంటం హార్డ్‌వేర్ వరకు పూర్తిగా పునర్నిర్మించాలని గంగూలీ ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే ఆయన "క్వాంటం న్యూరోమార్ఫిక్ కంప్యూటింగ్" అనే కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. మెదడు-యంత్రాల అనుసంధానం గురించి ఆయన కున్న దార్శనికత అన్నింటికంటే అద్భుతమైనది. నాడీ మండలాల డిజిటల్ ట్విన్స్‌ను రూపొందించటం ద్వారా పరిశోధకులు గ్రహణశక్తిని విశ్లేషించగలరు. వ్యాధి స్థితిగతులను తెలుసుకోగలరు.

మెదడులోకి కచ్చితమైన నాడీ నమూనాలను పంపగలరు. ఎలుకల్లో దృశ్య గ్రహణశక్తిని డీకోడ్ చేయటం నుంచి మూర్ఛ వ్యాధి నియంత్రణ వరకు ఏఐ, న్యూరోసైన్స్ కలయిక భవిష్యత్తును సూచిస్తోంది. ఇక్కడ మేధస్సు మరింతగా అర్థమవటమే కాక, చికిత్సావరంగా శక్తివంతంగా మారుతుంది.

ఏఐ ఒక ఊహాజనిత అంశం కాదని, మన జీవితాలను మార్చేసే గొప్ప శక్తి అని ఈ రెండు ప్రసంగాలు చాటిచెప్పాయి. ప్రపంచ స్థాయి ఏఐ పాలన, వినియోగం, మానవాళిపై దాని ప్రభావం గురించి ఒకరు తెలపగా.. ప్రస్తుత ఏఐ నమూనాల కంటే మెరుగైన వాటిని రూపొందించటానికి అవసరమైన శాస్త్రీయ వ్యవస్థల గురించి మరొకరు వివరించారు.

ఎల్వోసీ పత్రాలు అందచేత..

అమరావతి, ఫిబ్రవరి 20:: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో సీఎం సహాయనిధి కి సంబంధించిన రెండు లేఖలను లబ్ధిదారులకు అందచేశారు.. 56 వ డివిజన్ కు చెందిన తాడికొండ మహేష్ ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతున్నాడు.. చికిత్స చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను కలిసి పరిస్థితిని వివరించారు. ఆయన ఎమ్మెల్యే ను సంప్రదించగా మెరుగైన వైద్యం కోసం రూ. 4,06,000 లు సాయం అందించాలని కోరుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం లేఖ రాసారు.

అదేవిధంగా 40 వ డివిజన్ కు చెందిన నందికనుమ మహేంద్ర నరాలకు సంబంధించిన వ్యాధి తో బాధ పడుతూ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించగా ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పందించి మెరుగైన వైద్యం కోసం 4,00,000/- రూపాయల సాయం కోరుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి లేఖ రాసారు.. వీటికి సంబంధించిన ఎల్వోసీ పత్రాలను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితుల కుటుంబ సభ్యులకు అంద చేశారు.. కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ నాయకులు వైలవరపు దుర్గారావు, ముప్వల వెంకట సుబ్బయ్య , కూటమి నాయకులు , సుజనా మిత్రలు పాల్గొన్నారు.

పీడీ యాక్ట్ అమలు పరచాలని ఉత్తర్వులు జారీ..

మచిలీపట్నం, ఫిబ్రవరి 20:: నేరాన్నే ప్రవృత్తిగా కలిగి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కేటీఎం పండుపై జిల్లా ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు నివేదిక ఆధారితంగా తక్షణమే పిడి యాక్ట్ అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సమాజంలో ప్రతి వ్యక్తి శాంతిభద్రతల పరిరక్షణలో భాగమవ్వాలి గాని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రాణహాని కలిగేలా వ్యవహరిస్తే అలాంటివారు ఎంతటి వారైనా సరే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని నిరూపించారు కృష్ణా జిల్లా పోలీసులు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గతంలో అతనిపై ఉన్న నేరచరిత్రను ఆధారంగా తీసుకొని నివేదికను తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ ద్వారా అందజేయడం జరిగింది.

అందులో భాగంగా శుక్రవారం కృష్ణాజిల్లా పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అలవాటు పడిన గ్యాంగ్ వార్లను ప్రేరేపిస్తున్న నేరస్తుడిపై పోలీసు వారి విజ్ఞప్తి మేరకు పీడీ ఏసీటీ (ప్రివెంటివ్ డిటెన్షన్) సంబంధిత ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ అవ్వడం జరిగింది. వివరాల్లోనికి వెళితే కొండూరి మణికంఠ కేటీఎం పండు కృష్ణా జిల్లాకు చెందిన ఈ వ్యక్తి వ్యక్తులపై విచక్షణ రహితంగా హత్యాయత్నానికి పాల్పడుతూ, హత్య, ఇతర రకాల నేరాలకు పాల్పడడం గ్యాంగ్ వార్లను ప్రేరేపించడం వంటి నేరాలకు అలవాటు పడి సాధారణ ప్రజాజీవనానికి సైతం అంతరాయం కలిగిస్తూ ప్రజా శాంతికి భంగం కలిగేలా వ్యవహరిస్తున్నాడు. కేవలం నేరాలు మాత్రమే చేస్తూ తన జీవనాన్ని కొనసాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు.

ఇతనిపై 2020 వ సంవత్సరంలో రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరిగింది. ఇతనిపై 2023వ సంవత్సరంలో 4 కేసులు 2024వ సంవత్సరంలో ఉన్న 1 కేసును ప్రామాణికంగా తీసుకొని అతడి పూర్తి నేరాలకు సంబంధించిన నివేదికను , అంతేకాక ప్రస్తుత కాలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తన నేరాలకు పాల్పడుతూ పోలీసు వారికి సవాలు విసురుతున్నాడు. అందుకుగాను 2024వ సంవత్సరంలో అతనిపై పిడి యాక్ట్ అమలుపరచడం జరిగింది. అయినప్పటికీ తన ప్రవర్తనలో మార్పు రాకపోగా మరల 3 నేరాల్లో పాల్గొన్నందుకు అతని నేరాలను అదుపు చేయడానికి గాను మరొకసారి జిల్లా ఎస్పీ గారు అతనిపై పీడీ ఏసీటీ ను ప్రయోగించేందుకు నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

అతనిపై ఇప్పటి వరకు మొత్తం 18 కేసులు అనగా హత్య నేరాలు, బెదిరింపులకు పాల్పడడం, గంజాయి విక్రయాలు ఇతరత్రా నేరాలకు సంబంధించి నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న మరొక 15 మందిని జిల్లాలో గుర్తించామని, రెండు లేదా అంతకన్నా ఎక్కువ నేరాలలో పాల్గొన్న వారిని ఎంపిక చేసి, వారిలో ఎవరైతే తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారో వారిపై పిడి యాక్ట్ ప్రయోగించేందుకు అన్ని రకాల ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రీస్ ప్రధాని గౌరవ కిరియాకోస్ మిత్సోటాకిస్‌తో ప్రధానమంత్రి భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:: ఏఐ ఇంపాక్ట్ సదస్సు ప్రారంభ సందర్భంగా హెలెనిక్ రిపబ్లిక్ (గ్రీస్) ప్రధానమంత్రి శ్రీ కిరియాకోస్ మిత్సోటాకిస్‌తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ భేటీ ఈ రోజు అయ్యారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు-2026లో పాల్గొనడానికి గ్రీస్ ప్రధానమంత్రి ఈ నెల 18-19 తేదీల్లో భారత్‌లో పర్యటిస్తున్నారు. ప్రధాని గౌరవ శ్రీ మిత్సోటాకిస్ వెంట ఆ దేశ డిజిటల్ గవర్నెన్స్ మంత్రి శ్రీ డిమిట్రియోస్ పాపాస్టెర్గియో, సీనియర్ అధికారుల ప్రతినిధి బృందం ఉన్నారు.

ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యం పరిధిని ఈ సందర్భంగా ఇరువురు నేతలు సమీక్షించారు. విభిన్న రంగాల్లో భాగస్వామ్యం స్థిరమైన వేగంతో పురోగమిస్తుందని వారు గుర్తించారు. ప్రాంతీయ, ప్రపంచ సంబంధిత అంశాలపై అభిప్రాయాలను పంచుకున్న ఇరువురు నేతలు... పరస్పర ప్రయోజనకరమైన నూతన రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగే మార్గాలను గురించి చర్చించారు. ఐఎమ్ఈసీ కింద ఇటీవల చేపట్టిన కనెక్టివిటీ కార్యక్రమాలను, వాటిని మరింత విస్తరించే సామర్థ్యాలను ఇరువురు నేతలు ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఇటీవల జరిగిన ఉన్నత స్థాయి పర్యటనలు వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త ఊపునిచ్చాయనీ... ఇటీవల ఖరారైన భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త మార్గాలను తెరుస్తుందని ఇరువురు నేతలు అంగీకరించారు.

గ్రీస్ ప్రధానమంత్రి మిత్సోటాకిస్ భారత్‌లో పర్యటించడం ఇది రెండోసారి. ఆయన గతంలో 2024 ఫిబ్రవరిలో భారత్‌లో అధికారిక పర్యటన నిర్వహించారు.

నెదర్లాండ్స్ ప్రధానమంత్రి శ్రీ డిక్ షూఫ్ భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: నెదర్లాండ్స్ ప్రధానమంత్రి శ్రీ డిక్ షూఫ్‌తో 19 ఫిబ్రవరి 2026 నాడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. 'ఏఐ ఇంపాక్ట్ సదస్సు'కు హాజరైన నెదర్లాండ్స్ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందానికి ప్రధానమంత్రి షూఫ్ నాయకత్వం వహిస్తున్నారు.

ఈ సదస్సుకు హాజరైనందుకు ప్రధానమంత్రి షూఫ్‌కు శ్రీ నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐ' వర్కింగ్ గ్రూప్‌కు సహాధ్యక్ష దేశంగా నెదర్లాండ్స్ అందిస్తున్న సహకారాన్ని ఆయన కొనియాడారు. ఈ సదస్సుకు ఉన్న ప్రాముఖ్యతను ప్రధానమంత్రి షూఫ్ ప్రధానంగా చెప్పారు. ఈ 'సదస్సు ప్రకటన' భవిష్యత్తు విధానవరమైన చర్చలకు దిశానిర్దేశం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏఐ ఆవిర్భావం సాంకేతిక పరిణామంలో ఒక కీలక మలుపు అని.. ఇది సమాజానికి గొప్ప అవకాశాలను అందిస్తుందని ఇరు దేశాల నాయకులు అంగీకరించారు. సామాజిక పరివర్తన సాధించడానికి ఏఐ పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో భారత్, నెదర్లాండ్స్ కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని వారు ప్రధానంగా చెప్పారు. ఈ నేపథ్యంలో ఏఐ, క్వాంటం, సెమికండక్టర్లతో సహా వర్ధమాన సాంకేతిక రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడంపై నేతలు చర్చించారు.

ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించిన ఇరు దేశాల నాయకులు.. భారత్-నెదర్లాండ్స్ భాగస్వామ్యంలో కనిపిస్తున్న స్థిరమైన పురోగతిని స్వాగతించారు. డబ్ల్యూఏహెచ్ (నీరు, వ్యవసాయం, ఆరోగ్యం), స్వచ్ఛ ఇంధనం, హరిత హైడ్రోజన్, రక్షణ - భద్రత, విద్య - ప్రజల మధ్య సంబంధాలు వంటి వివిధ రంగాలలో ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య - ఆర్థిక భాగస్వామ్యంలో ఉన్న పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడానికి భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన కీలక చర్చలు ముగియడం ఒక చారిత్రాత్మక అవకాశమని వారు అంగీకరించారు.

ముఖ్యమైన ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ఇద్దరు నాయకులు అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ వేదికలపై కలిసి పనిచేసే విషయంలో వారు నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ వివాదంపై భారత్ వైఖరిని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేస్తూ.. అక్కడ యుద్ధం వీలైనంత త్వరగా ముగియాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదంపై అంతర్జాతీయ పోరాటాన్ని బలోపేతం చేయాలని ఇరు దేశాల నేతలు నిర్ణయించారు.

నెమలి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

తిరువూరు, ఫిబ్రవరి 20: గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో నిర్వహించనున్న వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తొలి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 5 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నేల సంధ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకుడు టి. గోపాలచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామ ప్రజల సహకారంతో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అబుదాభి యువరాజు షేక్ ఖాలిద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:అబుధాబి యువరాజు షేక్ ఖాలిద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్‌లో అధికారిక పర్యటన నిమిత్తం ఈ నెల 18న ఢిల్లీకి వచ్చారు. న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్- 2026"లో 19న ఆయన పాల్గొన్నారు. లోగడ 2024 సెప్టెంబరులో ఆయన తొలిసారి పర్యటించగా, ఇప్పుడు భారత్ పర్యటనకు రావడం ఇది రెండోసారి.

ఈ నేపథ్యంలో 'ఏఐ' సదస్సులో పాల్గొన్న అనంతరం 19న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీని గౌరవనీయ షేక్ ఖాలిద్ బిన్ మొహమ్మద్ కలుసుకున్నారు. భారత్-యూఏఈ మధ్య బలమైన రాజకీయ, సాంస్కృతిక, వాణిజ్య, ఇంధన, ప్రజా సంబంధాల సహిత సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని నాయకులిద్దరూ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా యూఏఈ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ సహా అబుధాబి, దుబాయ్ రాచకుటుంబాల సభ్యుల ఇటీవలి భారత పర్యటన విజయవంతం కావడాన్ని వారు గుర్తు చేసుకున్నారు.

రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, సాంస్కృతిక సహకారం తదితర విస్తృత రంగాలలో ద్వైపాక్షిక సంబంధాల విశేష ప్రగతిపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఉభయ పక్షాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందానికి (సీఈపీఏ) 2026 ఫిబ్రవరి 18 నాటికి సరిగ్గా నాలుగేళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులలో అద్భుత వృద్ధిని వారు కొనియాడారు. ఇంకా, ఇద్దరు నాయకులు గణనీయమైన ద్వి-మార్గం పెట్టుబడి ప్రవాహాలను ప్రశంసించారు. అంతేకాకుండా భారత ఆర్థిక వ్యవస్థలో యూఏఈ 'స్వతంత్ర వెల్త్ ఫండ్' సంస్థల పెట్టుబడులు కొనసాగేలా చూడాలని వారు నిర్ణయించారు. అలాగే, పరస్పర ప్రయోజనం దిశగా ఈ భాగస్వామ్యం బలోపేతంలో సరికొత్త స్వతంత్ర ఫండ్ 'ఎల్'ఇమాద్' సామర్థ్యాన్ని వారు ప్రశంసించారు. అంతరిక్షం, అణుశక్తి, సాంకేతికత, ఆవిష్కరణ వంటి వ్యూహాత్మక రంగాలలో భారత్, యూఏఈ మధ్య సహకార విస్తృతికిగల అవకాశాలపైనా వారు చర్చించారు.

సంప్రదాయ, కొత్త సంయుక్త రంగాలలో ద్వైపాక్షిక సహకార విస్తృతికి వేదికగా నిలిచిన కింది కార్యక్రమాలపై వారిద్దరూ హర్షం ప్రకటించారు:

వైద్య, ఆరోగ్య రంగంలో సహకారంపై భారత ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆరోగ్య-నివారణ మంత్రిత్వ శాఖల మధ్య అవగాహన ఒప్పందం ఖరారు: వృత్తిపరమైన ఆదానప్రదానం, సంస్థాగత సహకారం, పరిశోధన, డిజిటల్ ఆరోగ్యం, ఫార్మాస్యూటికల్స్, ఆరోగ్య రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి దిశగా సంయుక్త కృషిని ఈ అవగాహన ఒప్పందం ప్రోత్సహిస్తుంది. ఇది రెండు దేశాల ప్రజలకూ ప్రయోజనకరంగా ఉంటుంది.

భారత్‌లో సూపర్ కంప్యూటర్ క్లస్టర్ విస్తరణ దిశగా సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్, జి42, మొహమ్మద్ బిన్ జాయెద్ కృత్రిమ మేధ విశ్వవిద్యాలయం మధ్య ఒడంబడిక పత్రం ఖరారు: దీంతో భారత్‌లో సూపర్ కంప్యూటర్ క్లస్టర్ విస్తరణ వేగం పుంజుకుంటుందని ప్రధాన మంత్రి మోదీ, యూఏఈ అధ్యక్షుడు గౌరవనీయ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ జనవరి 19న భారత పర్యటన సందర్భంగా ప్రకటించారు. సూపర్ కంప్యూటర్ క్లస్టర్ ఏఐ ఇండియా మిషన్‌లో భాగంగా ఉంటుంది. ఇది ప్రభుత్వ-ప్రైవేట్ రంగాలకు పరిశోధన, అనువర్తనాల అభివృద్ధి వాణిజ్య వినియోగాలకు అందుబాటులో ఉంటాయి.

గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో అబుధాబి నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్యాలయాన్ని ఏర్పాటు.

న్యూఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు విజయవంతం కావడంపై ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీని గౌరవనీయ షేక్ ఖాలిద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ అభినందించారు. తదుపరి ఏఐ సదస్సును స్విట్జర్లాండ్ నిర్వహించనుండగా, అనంతర సదస్సును యూఏఈ నిర్వహించనుండటంపై ప్రధానమంత్రి హర్షం వ్యక్తం చేశారు.

భారత్-యూఏఈ మధ్య క్రమబద్ధ నాయకత్వ స్థాయి చర్చల సంప్రదాయాన్ని ఈ పర్యటన పునరుద్ఘాటించింది. ఇది రెండు దేశాల సాంకేతిక భాగస్వామ్యంపై ఉన్నత స్థాయి రాజకీయ నిబద్ధతను బలోపేతం చేసింది. ద్వైపాక్షిక సంబంధాలలో కృత్రిమ మేధ, ఆధునిక సాంకేతికతలు కీలక మూలస్తంభాలలో ఒకటిగా నిలిచాయి.

ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026 సందర్భంగా స్విస్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ప్రధానమంత్రి భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: న్యూఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భాగంగా ఫిబ్రవరి 19, 20 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు స్విస్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చారు.

భారత్- స్విట్జర్లాండ్ మధ్య ఉన్న స్నేహపూర్వక, బహుముఖ సంబంధాలను ఇరు దేశాల నేతలూ పునరుద్ఘాటించారు. వాణిజ్యం, పెట్టుబడులు, శాస్త్రీయం, సాంకేతికత, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలతో సహా ద్వైపాక్షిక అంశాలన్నింటినీ సమీక్షించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కావడంపై ఇరు నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన చారిత్రాత్మక భారత్ - ఈఎఫ్‌టీఏ వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం పురోగతిపై చర్చించారు. ఈఎఫ్‌టీఏలో స్విట్జర్లాండ్ కీలక సభ్య దేశం. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల ప్రవాహాన్ని గణనీయంగా పెంచడానికి టీఈపీఏ ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆవిష్కరణల ఆధారిత వృద్ధి, ఉమ్మడి పరిశోధనలు, ఉత్తమ పద్ధతుల భాగస్వామ్యం, సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. భారత్, స్విట్జర్లాండ్ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలనే ఉమ్మడి లక్ష్యంతో ఈ సమావేశం ముగిసింది.

తదుపరి ఏఐ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వాలనే స్విట్జర్లాండ్ నిర్ణయాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వాగతించారు. స్విట్జర్లాండ్ తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ సదస్సును నిర్వహించనుంది.

శివాజీ మహారాజ్ శౌర్యానికి ఘన నివాళి

అమరావతి, ఫిబ్రవరి 20: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విజయవాడలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్‌టీఎస్ రోడ్డులో శారద కాలేజీ సమీపంలో సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగింది.

శివాజీ స్మారక సమితి ఆధ్వర్యంలో, ట్రస్ట్ కన్వీనర్ నాగలింగం శివాజీ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంతో ఆధ్యాత్మికంగా ప్రారంభమైంది. ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, శాసనమండలి సభ్యుడు సోము వీర్రాజు, శైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామి, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోనేరు దుర్గాప్రసాద్, లాకా వెంగళరావు యాదవ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ శౌర్యం, ధైర్యం, పరిపాలనా దక్షత నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.గెరిల్లా యుద్ధతంత్రంతో స్వరాజ్యాన్ని స్థాపించిన మహానేతగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. రైతుల పంటలు, ప్రజల ప్రాణాలను కాపాడే పరిపాలనను అందించిన శివాజీ మహారాజ్ సమసమాజ నిర్మాణానికి ఆదర్శమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతిభకు ప్రాధాన్యత ఇచ్చే నాయకత్వం దేశ నిర్మాణానికి అవసరమని అభిప్రాయపడ్డారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ భద్రతపై తీసుకున్న కఠిన నిర్ణయాలు దేశ సార్వభౌమత్వాన్ని బలోపేతం చేశాయని తెలిపారు. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వంటి చర్యలు దేశ గౌరవాన్ని పెంచాయని పేర్కొన్నారు. "ఏక్ భారత్ ? శ్రేష్ఠ భారత్" లక్ష్య సాధనలో శివాజీ ఆశయాలు ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, యువత, మహిళలు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సైబర్ నేరం నుంచి వృద్ధులను కాపాడిన సీఐ..

అమరావతి, ఫిబ్రవరి 20: ఈ మధ్యకాలంలో రిటైర్డ్ అయిన వృద్ధులను లక్ష్యంగా చేసుకొని కోట్లు కొల్లగొడుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరం నుండి కృష్ణా జిల్లా ఉయ్యూరు టౌన్ పోలీసులు ఇద్దరు వృద్ధులను కాపాడడం జరిగింది. వివరాల్లోకెళ్తే గతంలో అకౌంటెంట్ గా మరియు టీచర్ గా పనిచేసి రిటైర్ అయిన కోటా శివశంకర్ (70) ఆయన భార్య ఇద్దరు ఉయ్యూరు టౌన్ నందు గల ఏజీ అండ్ ఎస్జి కాలేజ్ సమీపంలో నివాసం ఉంటున్నారు.వీరికి ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటల ప్రాంతంలో ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నా, మీ ఆధార్ కార్డు ద్వారా 25 లక్షల మనీలాం టింగ్ జరిగిందని, దానికి సంబంధించి మీపై సుప్రీంకోర్టు నుండి అరెస్ట్ వారెంట్ జారీ అయిందని చెప్పి సుప్రీంకోర్టు జడ్జిగా ఒకరిని వీడియో కాల్ మాట్లాడించి బ్యాంక్ అకౌంట్ ల వివరాలు, స్థిర చరాస్తులు వివరాలు అన్ని ఇవ్వాలని ఈ విషయాలు ఎవరికీ చెప్పకూడదని చెబితే వెంటనే లోకల్ పోలీస్ వారు వచ్చి అరెస్ట్ చేసి ముంబై పంపిస్తారని భయభ్రాంతులకు గురి చేశారు.

కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వారి ఆదేశాల మేరకు విస్తృతంగా జరిగిన సైబర్ నేరాల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గతంలో ఉయ్యూరులో చేపట్టిన కార్యక్రమాల ద్వారా కొద్దిపాటి అవగాహన కలిగి ఉన్న ఈ వృద్ధులు వెంటనే స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ టి.వి.వి.రామారావుకు సమాచారం అందించారు. ఆయన ఉన్నతాధికారులకు సమాచారం తెలియపరిచి వెంటనే అక్కడ చేరుకుని కొద్దిసేపు జరుగుతున్నది గమనించి ముంబై క్రైమ్ బ్రాంచ్ ఎస్పీగా చెప్పబడిన నకిలీ వ్యక్తి స్క్రీన్ మీదకు రాగానే అతనితో మాట్లాడటానికి ప్రయత్నించగా, రియల్ పోలీసులను చూసిన ఫేక్ పోలీస్ వెంటనే లైన్ కట్ చేసి ఆప్షన్ కి వెళ్ళిపోవడం జరిగింది.

ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది, డిజిటల్ అరెస్ట్ అనే పదం కానీ పద్ధతిగాని ఎక్కడా లేదని ముంబై క్రైమ్ బ్రాంచ్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, కస్టమ్స్, సిబిఐల నుండి మాట్లాడుతున్నాం మీ ఆధార్ కార్డు, సిమ్ కార్డులు మనీ ల్యాండరింగ్ లో ఇరుక్కున్నాయి లేదంటే డ్రగ్స్ రవాణాలో ఇన్వాల్వ్ అయ్యి ఉన్నాయి సీఐ తెలిపారు. ఎవరైనా బెదిరిస్తే వెంటనే స్థానిక పోలీస్ వారికి గాని, 1930 గాని రిపోర్ట్ చేయాలని ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలియజేశారు.

ప్రత్తిపాటి శ్రీధర్‌కు సత్కారం..

అమరావతి, ఫిబ్రవరి 20: రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విజయవాడ వెస్ట్ నియోజకవర్గం నంబర్ 1 స్థానంలో నిలవడంతో మైనార్టీ నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. స్థానిక 56 వ డివిజన్ కు చెందిన బిజెపి మైనార్టీ నాయకుడు కరీముల్లా గురువారం కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తో పాటు కూటమి నాయకుల ను అభినందించారు. ముస్లిం సంప్రదాయం ప్రకారం టోపీ, చద్దర్ తో సన్మానించారు.. కార్యాలయ సిబ్బందికి, సుజనా మిత్ర లకు డ్రై ఫ్రూట్స్ అంద చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు గుర్రం కొండ, కూటమి నాయకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు..

రూ.15 లక్షల విలువైన నగలు పొరపాటున పారవేత.. తిరిగి ఇచ్చిన స్క్రాప్ డీలర్

చండీగఢ్, ఫిబ్రవరి 19: ఒక కుటుంబం రూ.15 లక్షల విలువైన నగల బాక్స్‌ను పాత వస్తువుల్లో దాచింది. ఇంటి శుభ్రం నేపథ్యంలో పాత వస్తువులను స్క్రాప్ డీలర్‌కు అమ్మారు. అందులో ఉన్న నగల బాక్స్ కూడా పాత వస్తువులతో పాటు స్క్రాప్ డీలర్ తీసుకుపోయాడు. అయితే ఆరు నెలల తర్వాత బయటపడిన ఆ నగల పెట్టె ఆ కుటుంబానికి తిరిగి దక్కింది. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. 2025 జనవరిలో అశోక్ శర్మ కుటుంబం ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాకు వెళ్లింది. ఈ నేపథ్యంలో దొంగల భయం వల్ల ఇంట్లో ఉన్న రూ.15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను పాత పెట్టెలో ప్యాక్ చేశారు. పాత వస్తువులు ఉన్న సంచిలో దానిని దాచారు.

కాగా, కుంభమేళా నుంచి తిరిగి వచ్చిన తర్వాత దాచిన నగల గురించి ఆ కుటుంబం మరిచిపోయింది. పది నెలల తర్వాత అక్టోబర్‌లో దీపావళి సందర్భంగా ఇంటిని శుభ్రం చేశారు. ఈ నేపథ్యంలో ఇంట్లోని పాత వస్తువులను స్క్రాప్ డీలర్‌కు అమ్మారు. దీంతో పాత వస్తువుల సంచిలో దాచిన నగల బాక్స్‌ను కూడా వాటితోపాటు స్క్రాప్ డీలర్ పట్టుకుపోయాడు.

మరోవైపు దీపావళి రోజున పూజ సందర్భంగా బంగారు ఆభరణాలను పాత వస్తువుల్లో దాచినట్లు ఆ కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. అయితే పొరపాటున ఆ నగల బాక్స్‌ను పాత వస్తువులతో కలిపి స్క్రాప్ డీలర్‌కు ఇచ్చేసినట్లు తెలుసుకున్నారు. స్క్రాప్ డీలర్ హాజీ అక్తర్ ఖాన్ షాపు వద్దకు అశోక్ శర్మ వెళ్లాడు. నగలు దాచిన పాత పెట్టె గురించి చెప్పి అక్కడ అంతా వెతికాడు. కనిపించకపోవడంతో ఆ కుటుంబ సభ్యులు తీవ్ర నిరాశ చెందారు. ఆ బంగారు నగలపై వారు ఆశ వదులుకున్నారు.

అయితే ఆరు నెలల తర్వాత బంగారు నగలు దాచిన పాత పెట్టెను హాజీ అక్తర్ ఖాన్ తన స్క్రాప్ షాప్‌లో గుర్తించాడు. దాని కోసం అశోక్ శర్మ తన షాపు వద్దకు వచ్చిన సంగతిని గుర్తు చేసుకున్నాడు. దీంతో తన నిజాయితీని చాటుకున్నాడు. ఏసీపీ జితేష్ మల్హోత్రా సమక్షంలో రూ. 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను అశోక్ శర్మ కుటుంబానికి అప్పగించాడు. లక్షల విలువైన బంగారు నగలను సొంతం చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఎంతో నిజాయితీగా తిరిగి ఇచ్చిన హాజీ అక్తర్ ఖాన్‌ను అందరూ ప్రశంసించారు.

గ్రామ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

మర్రిగూడ, ఫిబ్రవరి 20:; తిరుగండ్లపల్లి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించి తిరుగండ్లపల్లి సర్పంచ్ పందుల లక్ష్మమ్మ జంగయ్య గౌడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఈ సందర్భ ంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామిడి భూపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగమణి,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోతంగల్‌లో 'మన ఇసుక వాహనం' ప్రారంభం.. తహసీల్దార్ గంగాధర్

నిజామాబాద్, ఫిబ్రవరి 20: మన ఇసుక వాహనం ఆన్లైన్ కార్యక్రమాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని తహసీల్దార్ గంగాధర్ సూచించారు. ఈ మేరకు ఆయన ఆన్‌లైన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. పోతంగల్ మండలంలోని హంగర్గ మంజీర లో స్థానిక నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇసుక అవసరమున్న వినియోగదారులు మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఆన్లైన్ లో బుక్ చేసుకొని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉదయ్ భాస్కర్, ఉప సర్పంచ్ గోపి, కార్యదర్శి గంగారాం, జీపీవో నరేష్, మాజీ సర్పంచ్ గంగారాం, సర్వేయర్ పోషెట్టి తదితరులు పాల్గొన్నారు.

10-15 రోజుల్లో ఇరాన్ తమతో అణు ఒప్పందం చేసుకుని తీరాలి: ట్రంప్ అల్టిమేటమ్

న్యూ దిల్లీ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అమెరికా- ఇరాన్ మధ్య ఉన్న వివాదం ఎటూ తేలడం లేదు. తమతో అణు ఒప్పందం చేసుకుని తీరాల్సిందే అని ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడి తెస్తున్నాడు. అయితే, ఈ అంశంపై ఇరాన్ కొన్ని షరతులు విధించింది. ఒకవైపు ఒప్పందంపై చర్చలు అంటూనే.. రెండు దేశాలూ యుద్ధ సన్నాహాలు కూడా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్ ఇచ్చాడు. 10-15 రోజుల్లో ఇరాన్ తమతో అణు ఒప్పందం చేసుకుని తీరాలని అల్టిమేటమ్ ఇచ్చాడు.ఒకవేళ ఈలోగా ఒక ఒప్పందానికి రాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. "ఇరాన్‌తో అణు ఒప్పందం అంత సులభం కాదని కొన్నేళ్లుగా అర్థమైంది. అయితే, మేం తప్పకుండా అణు ఒప్పందం చేసుకుని తీరాలి. లేకుంటే ఇరాన్ విషయంలో ఎలాంటి పరిణామాలైన జరగవచ్చు. పది రోజుల్లో సరైన ఫలితం కనిపించాలి" అని ట్రంప్ వ్యాఖ్యానించాడు. ఇరు దేశాలూ ఇలా చర్చలు అంటున్నా ఎవరికి వారు యుద్ధ సన్నాహాల్లో ఉన్నారు. ఈ ప్రాంతంలో అమెరికా సైనిక చర్యలు ప్రారంభించింది. మధ్యధరా సముద్రంలో ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ (యుద్ధనౌక)ను మోహరించింది. ఈ ప్రాంతంలో సైనిక చర్య చేపట్టాలంటే తగినంత పూర్తిస్థాయి సైన్యం కావాలని సీనియర్ ఆర్మీ అధికారులు అంటున్నారు. మార్చి నెల మధ్యలో ఈ చర్యలకు అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇదే సమయంలో ఇరాన్ కూడా తన ఆయుధాల్ని సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అణ్వాయుధాల విషయంలో ఇటీవలే జెనీవాలో ఇరాన్-అమెరికా మధ్య కొన్ని చర్చలు జరిగాయి. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. కానీ, దీనిపై చర్చించేందుకు ఇరాన్ నిరాకరించింది. ఇదే సమయంలో అమెరికా, ఇజ్రాయెల్ కలిపి ఇరాన్‌పై దాడి చేస్తాయనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు రష్యాతో కలిసి ఇరాన్ నావికా విన్యాసాలు నిర్వహించింది. అగ్రదేశాలు ఇలాంటి చర్యలకు దిగుతుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి.

మత్స్యకారుల జీవితాలకు భద్రత.. భరోసా మా లక్ష్యం..

-ఉప్పాడ మత్స్యకారుల అభ్యున్నతికి ప్రణాళిక సిద్ధం
-తీర ప్రాంత మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు
-త్వరలో పిఠాపురం వేదికగా ప్రకటన

అమరావతి, ఫిబ్రవరి 20: ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల అభివృద్ధి మా లక్ష్యమని డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. వారి అభివృద్ధి కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికలకు రూపొందించామన్నారు. గత ఏడాది అక్టోబర్ 9వ తేదీ కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు అన్వేషించామన్నారు.

తీర కాలుష్య నివారణ, కోత నివారణ, మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతులలో వేట, మార్కెటింగ్ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ, ఇలా మత్స్యకారులు జీవితాలకు భద్రత, భరోసా కల్పించేందుకు అవసరం అయిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రణాళికలో పొందుపర్చామని వెల్లడించారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చడంతోపాటు వ్యవసాయ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకున్నాం. నిర్దుష్ట లక్ష్యంతో రూపొందించిన ప్రణాళిక ? ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ప్రభుత్వ అనుమతితో హల్దివాగులోకి నీటి విడుదల

గజ్వేల్ , ఫిబ్రవరి 19: సీఎం రేవంత్ రెడ్డి రైతులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తు ండడంతో భారత దేశ ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం రూపుదిద్దుకుంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూనీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అవుసులోని పల్లి శివారులోని కెనాల్ వద్ద హల్దీవాగు లోకి నీటిని ఇరిగేషన్ ఈఈ జితేందర్ రెడ్డితో కలిసి విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా కాపాడే క్రమంలో ప్రభుత్వ అనుమతి తీసుకొని నీటిని విడుదల చేయగా, దారి పొడవునా భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు పంటలకు నీరు సంవృద్ధిగా చేరుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ ఇవ్వడంతో పాటు భరోసా నిధులు విడుదల చేసి అన్నదాతల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.రైతులు బాగుండాలనే లక్ష్యంతో రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు కార్యరూపం కల్పిస్తూ అన్నదాత తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నట్లు చెప్పారు. అయితే రైతుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ సత్యవాస్, ఇతర అధికారులు మురళీధర్ రెడ్డి, ఇందిర, సాహితీ, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కీసర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్ ఎంకు బహుమతి..

నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 19: ఖమ్మం పట్టణంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి ట్రాన్స్ కో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాటల పోటీల్లో రాష్ట్రస్థాయి మూడవ బహుమతిని కడెం మండలానికి చెందిన అసిస్టెంట్ లైన్ మెన్ మహేష్ కు మూడో బహుమతినీ గెలుపొందారు. రాష్ట్రస్థాయి పాటల్లో పోటీలో పాల్గొని మూడో బహుమతి సంపాదించడం తొ కడెం విద్యుత్ శాఖ ఏఈ రాంసింగ్ జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ చోకోటి శ్రీనివాస్, ట్రాన్స్ కో యూనియన్ యూనియన్ నాయకులు రమణ,పోచయ్య ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కూడా పలు రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో పాల్గొని అనేక బహుమతులు మహేష్ సంపాదించాడని ఇలాంటి బహుమతులు మరెన్నో అందుకోవాలని విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనను అభినందించారు.

మానవాళి సంక్షేమానికి ఏఐ ఒక ఉమ్మడి వనరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో ఇవాళ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకుల సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన వారిని మరోసారి స్వాగతిస్తూ- మానవాళి కేంద్రక, అవగాహన పూరిత ఏఐ ప్రపంచావరణ వ్యవస్థకు రూపకల్పనలో ఈ శిఖరాగ్ర సమావేశం కీలక పాత్ర పోషించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. అనేక అవరోధాలను అవకాశాలుగా మానవాళి మలచుకున్న తీరును చరిత్ర వివరిస్తున్నదని ఆయన గుర్తుచేశారు. అదే తరహాలో మానవాళి రూపాంతరీకరణకు నేడు మరో గొప్ప అవకాశాన్ని చేరువ చేసిందని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా బుద్ధ భగవానుడు ప్రబోధించిన "సముచిత అగాహనతో సరైన నిర్ణయం సాధ్యం" వాక్యాన్ని శ్రీ మోదీ ఉటంకించారు. సకాలంలో.. సదుద్దేశంతో.. సరైన నిర్ణయాల ద్వారా ఏఐ సానుకూల ప్రభావానికి భరోసానిచ్చే భవిష్యత్ ప్రణాళికను రూపొందించాల్సిన ఆవశ్యకతను ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచ దేశాలు భుజం కలిపి పదం కదిపితే అసాధ్యం కూడా సుసాధ్యమేనని కోవిడ్ ప్రపంచ మహమ్మారి సంక్షోభం రుజువు చేసిందని ప్రధానమంత్రి గుర్తుచేశారు. టీకా తయారీ నుంచి సరఫరా వ్యవస్థల దాకా, సమాచార భాగస్వామ్యం నుంచి ప్రాణ రక్షణ వరకూ విస్తరించిన సహకారం అనేక పరిష్కారాలను మన ముందుంచిందని పేర్కొన్నారు. లక్షలాది ప్రజానీకానికి సకాలంలో టీకాలు వేయడంలో డిజిటల్ టీకా వేదిక సద్వినియోగాన్ని ఉటంకిస్తూ- మానవాళికి సాంకేతికత చేయగల సేవల ఎలాంటిదో భారత్ గ్రహించిదని ఆయన చెప్పారు. ఆనాటి క్లిష్ట పరిస్థితుల్లో 'యూపీఐ' ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలు నిరంతరాయంగా సాగాయని తెలిపారు. అంతేగాక డిజిటల్ అంతరం తగ్గింపులో ఈ సాంకేతికత ప్రధాన పాత్ర పోషించిందని శ్రీ మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ఇటీవలి కాలంలో భారత్ ఒక శక్తిమంతమైన సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టించిందని, ఇప్పుడు ఆ సాంకేతికతను ప్రపంచంతో పంచుకుంటోందని ఆయన గుర్తుచేశారు. భారత్ విషయంలో సాంకేతికత అంటే అధికార సాధనకు, ఆధిపత్యం చలాయించడానికి తోడ్పడే మాధ్యమం కాదని- సేవా ప్రదానం, సాధికారతకు అదొక సాధనమని స్పష్టం చేశారు. ఇదే తరహాలో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత కూడా మానవాళి సంక్షేమానికి భరోసా ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.

సాంకేతిక పరిజ్ఞానం మునుపటి కాలంలో విభజనకు దారితీసినా, నేడు ఏఐ ప్రతి ఒక్కరికీ చేరువై, అందరికీ అందుబాటులోకి రావాలని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఏఐ భవిష్యత్తుపై చర్చ నేపథ్యంలో వర్ధమాన దేశాల ఆశలు- ఆకాంక్షలు ప్రాథమ్యాలను పరిపాలన కేంద్రకంగా పరిగణించాలని ఆయన స్పష్టం చేశారు.

మానవాళి పురోగమనంలో నైతికతకు సదా అగ్ర ప్రాధాన్యం ఉంటున్నదని, ఇప్పుడు ఏఐతో అనైతికత అవధులు మించే ప్రమాదం ఉందని శ్రీ మోదీ హెచ్చరించారు. అందువల్ల ఏఐ నైతిక నిబంధనల పరిధి అపారంగా ఉండాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఏఐ కంపెనీలకు లాభార్జనపై మాత్రమే గాక సంకల్పంపైనా దృష్టి సారించాల్సిన కీలక నైతిక బాధ్యత ఉన్నదని గుర్తుచేశారు. ఆ మేరకు బలమైన నైతిక నిబద్ధత అవసరమని పేర్కొన్నారు. వ్యక్తిగత స్థాయిలో ఏఐ ఇప్పటికే మానవాభ్యాసం, తెలివితేటలు, భావోద్వేగాలను ప్రభావితం చేస్తున్నదని చెప్పారు.

ఈ నేపథ్యంలో ఏఐ నైతిక వినియోగం దిశగా ప్రధానమంత్రి కింది 3 సూత్రాలను ప్రతిపాదించారు:

ఏఐ శిక్షణలో డేటా సార్వభౌమత్వాన్ని గౌరవించాలి.. విశ్వసనీయమైన ప్రపంచ సమాచార చట్రం ప్రాతిపదికగా ఉండాలి. "గార్బేజ్ ఇన్-గార్బేజ్ అవుట్' సూత్రాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సమాచార సముదాయం సురక్షితంగా, సమతౌల్యంతో, నమ్మదగినదిగా ఉండాలని, లేనిపక్షంలో ఫలితాలకు విశ్వసనీయత ఉండదని స్పష్టం చేశారు.

ఏఐ వేదికలు తమ భద్రత నిబంధనలను విస్పష్ట, పారదర్శక రీతిలో రూపొందించుకోవాలి. అవన్నీ దృగ్గోచరంగా, ధ్రువీకరించదగినవిగా- అంటే... "బ్లాక్ బాక్స్"లా కాకుండా "గ్లాస్ బాక్స్" తరహా విధానంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. దీనివల్ల జవాబుదారీతనానికి భరోసా లభిస్తుందని, వ్యాపారాల్లో నైతిక వర్తనను బలోపేతం చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

విస్పష్ట మానవ విలువలు ప్రాతిపదికగా 'ఏఐ' మార్గనిర్దేశం చేయాలి. ఈ సందర్భంగా "పేపర్ క్లిప్ సమస్య"ను ఆయన ఉదహరిస్తూ- ఒక యంత్రానికి ఓ లక్ష్యం నిర్దేశిస్తే దాన్ని సాధించడంలో అది ప్రపంచ వనరులన్నిటినీ ఖాళీ చేయగలదు. కాబట్టి, సాంకేతికత శక్తిమంతమైనదే అయినా, దానికి దిశానిర్దేశం చేయాల్సింది మానవులేనని ఆయన స్పష్టం చేశారు.

కృత్రిమ మేధ ప్రపంచ ప్రస్థానంలో ఆకాంక్షాత్మక భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఆ మేరకు తన బాధ్యతను గుర్తించి గణనీయ చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందులో భాగంగా 'భారత్ ఏఐ మిషన్' కింద ఇప్పటికే 38,000 'జీపీయూ'లను సిద్ధం చేసిందని చెప్పారు. మరో ఆరు నెలల్లో అదనంగా 24,000 అందుబాటులోకి వస్తాయని తెలిపారు. భారత్ ఇప్పటికే తన అంకుర సంస్థలకు అత్యంత చౌక ధరతో అంతర్జాతీయ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని అందిస్తున్నదని శ్రీ మోదీ పేర్కొన్నారు. మరోవైపు 'ఏఐకోష్' (నేషనల్ డేటాసెట్ ప్లాట్‌ఫామ్) వేదికను కూడా రూపొందించిందని తెలిపారు. దీనిద్వారా 7,500కుపైగా సమాచార దొంతరలు, 270 ఏఐ నమూనాలు జాతీయ వనరులుగా సమష్టి వినియోగంలో ఉన్నాయని పేర్కొన్నారు.

ఏఐ విషయంలో భారత్ దశ, దిశ విస్పష్టంగా ఉన్నాయని ప్రధానమంత్రి తెలిపారు. ఏఐ అనేది మానవాళి సంక్షేమానికి ఒక ఉమ్మడి వనరు. కాబట్టి, ఆవిష్కరణల పురోగమనానికి, సార్వజనీనత సాధనకు, మానవ విలువల ఏకీకరణకు అనువైన భవిష్యత్ కృత్రిమ మేధను రూపొందించాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతికత-మానవ విశ్వసనీయత మమేకమైతే ఏఐ వాస్తవ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కాగలదని చెబుతూ శ్రీ మోదీ తన ప్రసంగం ముగించారు.

వ్యవసాయ నైపుణ్యాలను, గ్రామీణ జీవనోపాధిని బలోపేతం చేసేందుకు ఐసీఏఆర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మధ్య చరిత్రాత్మక అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఐసీ ఏఆర్-ఎన్ఏఏఆర్ఎం) కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్), డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ (డీఆర్ఎఫ్) ఒక చరిత్రాత్మక అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. గ్రామీణ భారతదేశం అంతటా వ్యవసాయ వృత్తి విద్యా శిక్షణను మెరుగుపరచడం, రైతు విస్తరణ సేవలను బలోపేతం చేయడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులలో సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ముఖ్య ఉద్దేశ్యం.

వ్యవసాయ పరిశోధన, విద్యా విభాగం (డీఏఆర్ఈ) కార్యదర్శి, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్. జాట్ సమగ్ర మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ భాగస్వామ్యానికి సంబంధించిన వ్యూహాత్మక సమన్వయం, సంస్థాగత సమగ్రతను ఐసీఏఆర్ సహాయ డైరెక్టర్ జనరల్ (కో ఆర్డినేషన్) డాక్టర్ అనిల్ కుమార్ నిర్వహిస్తున్నారు.

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఐకార్ - నార్మ్ కార్యాలయంలో రెండు సంస్థల ఉన్నతాధికారుల సమక్షంలో ఈ ఒప్పందం అధికారికంగా ఖరారైంది. వ్యవసాయ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి కోసం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఐకార్ - నార్మ్ హైదరాబాద్ డైరెక్టర్, ఐకార్-అటారీ హైదరాబాద్, డైరెక్టర్, ఐకార్-అటారీ బెంగళూరు డైరెక్టర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ హైదరాబాద్‌కు చెందిన సీనియర్ టెక్నికల్ అసోసియేట్ల సమక్షంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ (గ్రామీణ జీవనోపాధి) శ్రీ సుమన్ ఎస్., ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్) డాక్టర్ రాజ్‌బీర్ సింగ్ ఈ అవగాహన ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు.

ఈ అవగాహన ఒప్పందం కింద, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వృత్తిపరమైన శిక్షణా కార్యక్రమాల రూపకల్పన, అమలు ద్వారా వ్యవసాయ రంగంలో స్థిరమైన ప్రభావాన్ని సృష్టించేందుకు ఐసీఏఆర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ పలు రంగాల్లో కలిసి పనిచేయనున్నాయి. డీఆర్ఎఫ్ లీడ్ ఫార్మర్స్ ప్లాట్‌ఫారం (ఎల్ఈపీ) మోడల్ ద్వారా చిన్న, సూక్ష్మ రైతుల సామర్థ్యాభివృద్ధి చేపడతారు. వాతావరణ మార్పులకు అనుగుణమైన వ్యవసాయ పద్ధతులు (క్లైమేట్-స్మార్ట్ అగ్రికల్చర్), స్థిరమైన వ్యవసాయ విధానాలపై ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలను, ఐసీఏఆర్ సాంకేతిక నైపుణ్యాన్ని డీఆర్ఎఫ్ సమాజాధారిత విస్తరణ సమూనాతో సమన్వయం చేస్తూ విస్తరించనున్నారు.

ఐసీఏఆర్ దాదాపు 90 సంవత్సరాలుగా వ్యవసాయ పరిశోధన, విస్తరణ సేవలు, విజ్ఞాన నిర్వహణ, సామర్థ్యాభివృద్ధి, విధాన పరిరక్షణ రంగాల్లో విశేష అనుభవాన్ని కలిగి ఉంది. ఈ మండలి సాంకేతిక మార్గదర్శకత్వం, పాఠ్య ప్రణాళిక అభివృద్ధికి సహాయం, అలాగే దేశవ్యాప్తంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకుల నెట్‌వర్క్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. యువత, దివ్యాంగులు, గ్రామీణ వర్గాలపై ప్రత్యేక దృష్టి సారించి, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ తన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాల ద్వారా 20 లక్షలకు పైగా జీవితాలను ప్రభావితం చేసింది. ఈ ఫౌండేషన్ ప్రతిష్టాత్మక 'మిత్ర' కార్యక్రమం ద్వారా ఇప్పటికే వలు రాష్ట్రాల్లో 80,000 మందికి పైగా రైతులు మెరుగైన వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా చేయడంలో విజయం సాధించింది. ఇది వారి 'రైతు నుండి రైతుకు' విస్తరణ సమూనా ప్రభావాన్ని నిరూపిస్తోంది.

వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి: నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీవీఈటీ) ద్వారా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ (డీఆర్ఎఫ్) ఇటీవల పొందిన 'అవార్డింగ్ బాడీ (స్టాండర్డ్)' గుర్తింపును ఆధారంగా చేసుకుని, ఈ భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తారు.

భూసారం నుంచి వన్ హెల్త్ దిశగా మార్పు: వన్ హెల్త్ కార్యాచరణలో భాగంగా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఈ భాగస్వామ్యం బయో చార్-ఆధారిత, భూ సంబంధ జీవశాస్త్రం (సాయిల్ బయోలాజిక్స్) ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహిస్తుంది. అదే సమయంలో, వాతావరణ మార్పులను తట్టుకోగల వ్యవసాయ ఆహార వ్యవస్థల కోసం స్థిరమైన పంట వ్యర్థాల నిర్వహణను, కార్బన్ ప్రోత్సాహకాలను పెంపొందిస్తుంది.

విపత్తు నష్టాల తగ్గింపు కోసం ప్రతిఘటన సామర్థ్యం: ఈ భాగస్వామ్యం ద్వారా సాంకేతిక ఆధారిత విస్తరణ సేవలు, కార్బన్ ప్రోత్సాహకాలతో కూడిన వనరుల సమర్థ వినియోగ పద్ధతులు, స్థానిక పరిస్థితులకు అనుగుణమైన వాతావరణ ప్రమాద నివారణ వ్యూహాల ద్వారా రైతులకు క్లైమేట్-స్మార్ట్, పునరుత్పత్తి వ్యవసాయ పద్ధతులను అనుసరించేందుకు మార్గదర్శనం చేస్తారు.

వ్యవసాయ విస్తరణ సేవలు, మార్కెట్ అనుసంధానం: చివరి మైలు వరకు విస్తరణ సేవల అంతరాలను పూడ్చడానికి ఈ భాగస్వామ్యం 'లీడ్ ఫార్మర్స్ ప్లాట్‌ఫారమ్'ను విస్తరిస్తుంది. అదే సమయంలో చిన్న, సన్నకారు రైతులకు మార్కెట్ అనుసంధానాలను, డిజిటల్, ఆర్థిక అక్షరాస్యతను పటిష్టం చేయడంతో పాటు, వారి ఉత్పత్తులకు సరైన ధర లభించేలా కృషి చేస్తుంది.

ఈ భాగస్వామ్యం భారత వ్యవసాయ రంగ కార్మికుల కోసం సమగ్రమైన, సరళమైన, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండే అభ్యాన మార్గాలను రూపొందించాలనే జాతీయ దార్శనికతను మరింత బలోపేతం చేస్తుంది. ఈ భాగస్వామ్యం స్కిల్ ఇండియా మిషన్ వృత్తి విద్యా ప్రోత్సాహం; గ్రామీణ యువత కోసం ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన;సామర్థ్య పెంపుదల కోసం జాతీయ వ్యవసాయ విద్యా విధానం; రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే చొరవ; వాతావరణ అనుకూల వ్యవసాయం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు, ప్రాధాన్యతా పథకాలతో సరిసమానంగా ఉండేలా రూపుదిద్దుకుంది. ఎన్సీవీఈటీ ద్వారా నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్సీఆర్ఎఫ్)తో ఈ అనుసంధానం చేయడం వల్ల, అభ్యర్థులు క్రెడిట్లను పొందేందుకు, బదిలీ చేసుకునేందుకు వీలవుతుంది. ఇది వ్యవసాయ రంగంలో వారి వృత్తిపరమైన ఎదుగుదలకు, తదుపరి విద్యాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ అవగాహన ఒప్పందం కింద రూపొందించిన కార్యక్రమాలను రెండు సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలపై దృష్టి సారిస్తారు.

ఈ భాగస్వామ్యంపై ఐసీఏఆర్ ఉన్నతాధికారి ఒకరు స్పందిస్తూ, "వ్యవసాయ రంగంలో నాణ్యమైన నైపుణ్యాభివృద్ధిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ఈ అవగాహన ఒప్పందం ఒక ముఖ్యమైన అడుగు. ఐసీఏఆర్ పరిశోధన, సాంకేతిక సామర్థ్యాలను, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ నిరూపిత సామాజిక భాగస్వామ్య నమూనాతో కలపడం ద్వారా గ్రామీణ జీవనోపాధి వ్యవసాయ స్థిరత్వంపై శాశ్వత ప్రభావాన్ని చూపడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ, "80,000 మందికి పైగా రైతులతో కలిసి పనిచేసిన మా అనుభవం నాణ్యమైన విస్తరణ సేవలు, నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను మాకు తెలియచేసింది. ఐసీఏఆర్ తో కుదిరిన ఈ భాగస్వామ్యం, సాంకేతిక కచ్చితత్వాన్ని, జాతీయ ప్రాధాన్యతలతో అనుసంధానాన్ని అందిస్తూనే, మా ప్రభావాన్ని మరింత విస్తృతం చేయడానికి మాకు సహాయపడుతుంది" అని చెప్పారు. "ముఖ్యంగా గ్రామీణ యువతకు, అణగారిన వర్గాలకు, దివ్యాంగులకు ఈ ఒప్పందం కల్పించబోయే అవకాశాల పట్ల మేం ఎంతో ఉత్సాహంగా ఉన్నాం" అని వ్యాఖ్యానించారు.

ఈ అవగాహన ఒప్పందం 16 ఫిబ్రవరి 2026 నుంచి అమలులోకి వస్తుంది. ఇది ప్రాథమికంగా ఐదేళ్ల పాటు చెల్లుబాటులో ఉంటుంది. పరస్పర అంగీకారం, పనితీరు మూల్యాంకనం ఆధారంగా దీనిని పునరుద్ధరించుకునే అవకాశం కూడా ఉంది. రెండు సంస్థల ప్రతినిధులతో కూడిన ఒక సంయుక్త పర్యవేక్షణ కమిటీ ఈ ప్రాజెక్ట్ అమలును పర్యవేక్షిస్తుంది. నిర్ణీత లక్ష్యాల దిశగా పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడంతో పాటు, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఈ కమిటీ చూసుకుంటుంది. ఈ భాగస్వామ్యం క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటుంది. ఇందులోఐసీఏఆర్ పరిశోధనా కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, గ్రామీణ భారతదేశం అంతటా ఉన్న డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఫీల్డ్ సెంటర్ల నెట్‌వర్క్ అంతర్భాగంగా ఉంటాయి.

ఐసీఏఆర్: భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఒక స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ. ఇది భారతదేశంలో వ్యవసాయ పరిశోధన, విద్యను సమన్వయం చేయడం, మార్గనిర్దేశం చేయడం, నిర్వహించడం వంటి బాధ్యతలను కలిగిఉంది. జూలై 16, 1929న ఏర్పాటయిన ఈ సంస్థ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. 113 సంస్థలు, 74 విశ్వవిద్యాలయాలతో, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వ్యవసాయ వ్యవస్థలలో ఒకటిగా ఉంది. ఆహార, పోషకాహార భద్రతను కల్పించడం ఐసీఏఆర్ ప్రధాన కర్తవ్యం. దీని కోసం వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక శాస్త్రాలలో పరిశోధనలు, విద్యను ఇది పర్యవేక్షిస్తుంది.

ఇంటర్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి : డీఐఈఓ దస్రూనాయక్

రామగిరి, ఫిబ్రవరి 20 : జిల్లాలో ఈ నెల 25 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియేట్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని నల్లగొండ డీఐఈఓ దస్రూనాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం నల్లగొండలోని ప్రభుత్వ లెక్చరర్స్ భవనంలో జిల్లాలోని పరీక్షల కేంద్రాల సీఎస్, డీఓలతో పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 28,905 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. అయితే ప్రథమ సంవత్సరం రెగ్యూలర్ విభాగంలో 11,807 మంది, ఓకేషనల్ విభాగంలో 2,117 మంది, ద్వితీయ సంవత్సరం రెగ్యూలర్ విభాగంలో 11,733 మంది, ఓకేషన్ విభాగంలో 2,248 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నట్లు తెలిపారు.

ఈ నెల 21, 22న పరీక్ష కేంద్రాలకు అవసరమైన మెటిరియల్స్ పంపిణీ జరుగుతుందన్నారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణలో హైపర్ కమిటీ, డీఈసీతో పాటు ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీ ఉంటుందన్నారు. పరీక్షలపై సందేహాలకు హెల్ప్ లైన్ నెంబర్ 28483 09004 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడ ఎలాంటి తప్పులు లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌తో వచ్చినా అనుమతించాలని, దానిపై ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదని పేర్కొన్నారు.

కనుల పండువగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం

నల్గొండ, ఫిబ్రవరి 19: నిడమనూరు మండల కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. సుప్రభాత సేవతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో గణపతి పూజ, ఉత్సవ మూర్తులకు అభిషేక పూజలు, గంగా స్నానం శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆచరింపజేశారు. అనంతరం చలువ వందిళ్ల నీడలో గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి వార్లకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల నడుమ వేద పండితులు కల్యాణోత్సవ తంతును చేపట్టారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, గ్రామ పంచాయతీ సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ విశ్వనాథుల రాణి రమేశ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కుబడులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ఏజీపీ ఉన్నం చిన్నవీరయ్య, తుమ్మడం గ్రామ పంచాయతీ సర్పంచ్ బుర్రి వెంకన్న, తుడుమిళ్ల రాములు, విశ్వనాథుల బ్రహ్మచారి, బొల్లం బాలయ్య, మెరుగు మధు, మంగినపల్లి వెంకటయ్య, అనుముల నరసింహా చారి, జ్ఞానేశ్వరాచారి పాల్గొన్నారు.

'వరి రైతుల చూపు ఇక ఆయిల్‌పామ్ సాగు వైపు'

నల్గొండ, ఫిబ్రవరి 19: ఇప్పుడున్న పరిస్థితుల్లో వరి, ప్రత్తి, బత్తాయి వంటి ఇతర పంటల ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని అధిక ఆదాయం పొందే పంట కేవలం ఆయిల్‌పామ్ మాత్రమే అని పతంజలి డీజీఎం బొల్లంపల్లి యాదగిరి అన్నారు. అనుముల మండలం కొత్తలూరు గ్రామంలో పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు మొక్కలు నాటుకునే సమయంలో బై బ్యాక్ పాలసీ అగ్రిమెంట్ ఇస్తూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పతంజలి కంపెనీ గెలలు కొనుగోలు చేస్తుందని చెప్పారు. శుక్రవారం నల్లగొండ జిల్లా దామరచర్ల రైతు వేదిక నందు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ సహకారంతో, ఆయిల్ పామ్ సాగుపై సాంకేతిక సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న పామ్ ఆయిల్ సాగు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, నియోజకవర్గ ఉద్యాన అధికారి నసీమ, వ్యవసాయ అధికారి రూపేంద్ర మణి, ఎమ్మార్వో బానోతు జవహర్‌లాల్ పతంజలి జిల్లా మేనేజర్ డా.మధుసూదన్ రె

క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెరుగుదల : ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19: క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయ పాలన, సహనశక్తి వంటి విలువలు పెరుగుతాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియంలో 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సీఎం కప్-2025 బాక్సింగ్ అండ్ నెట్‌బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను అధికారి కంగా ప్రారంభించారు.

ఆయన మాట్లాడుతూ పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్-2025 పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభిస్తే జాతీయ, అంతరాజ్జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లా పేరును గర్వంగా నిలబెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గుమాల్ మమత శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, సిబి శ్రీపూజి, టి.రమేష్ బాబు, నాయకులు సిజె బెనహర్, గోపాల్ యాదవ్ డీవైఎస్‌వో శ్రీనివాస్, క్రీడా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విజే సాయి కంపెనీలో పేలిన ట్రోలిన్.. కార్మికుడు మృతి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 20 : భూదాన్ పోచంపల్లి మండలం ధోతిగూడం గ్రామ పరిధిలోని విజే సాయి కంపెనీలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ట్రోలిన్ పేలి కార్మికుడు మృతి చెందాడు. బ్లాక్‌లో సుమారు 15 మంది కార్మికులు పనిచేస్తుండగా భోజన విరామ సమయంలో అందరు వెళ్లిపోయారని, ఒక్కడే మిగిలి ఉండగా ప్రమాదవశాత్తు ట్రోలిన్ పేలడంతో మృతి చెందాడు. మృతుడు ఖమ్మం జిల్లా కూనుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన ధార పవన్(36) సీనియర్ కెమిస్ట్రీ కార్మికుడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐ రాములు, స్థానిక ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గగన్‌యాన్ డ్రోగ్ పేరాషూట్ అర్హత పరీక్షను విజయవంతంగా నిర్వహించిన డీఆర్‌డీఓ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: భారత్ మానవ సహిత అంతరిక్ష యాత్ర కార్యక్రమం 'గగన్ యాన్'కు సంబంధించిన డ్రోగ్ పేరాషూట్‌కు అర్హత స్థాయి లోడ్ టెస్టును విజయవంతంగా నిర్వహించారు. దీంతో ఒక గొప్ప సాఫల్యాన్ని సాధించినట్లయింది. ఈ పరీక్షను చండీగఢ్‌లో గల టర్మినల్ బాలిస్టిక్ రిసర్చ్ లేబరేటరీ (టీఆర్‌బీఎల్) లో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ)కు చెందిన రైల్ ట్రాక్ రాకెట్ స్లెడ్ (ఆర్‌టీఆర్‌ఎస్) కేంద్రంలో పూర్తి చేశారు. ఆర్‌టీఆర్‌ఎస్ ఒక ప్రత్యేక గతిశీల పరీక్షా కేంద్రం. దీనిని అధిక వేగవంతమైన ఏరోడైనమిక్, బాలిస్టిక్ మూల్యాంకనాల్ని దృష్టిలో పెట్టుకొని విస్తృతంగా ఉపయోగిస్తుంటారు.

ఈ పరీక్షను 2026 ఫిబ్రవరి 18వ తేదీన విక్రమ్ సారాభాయి అంతరిక్ష కేంద్రం, ఇస్రో, ఏరియల్ డెలివరీ రిసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, డీఆర్‌డీఓ లతో పాటు టీఆర్‌బీఎల్‌కు చెందిన వివిధ బృందాలతో కలిసి నిర్వహించారు. ఆర్‌టీఆర్‌ఎస్ గతిశీలత పరీక్ష సామర్థ్య స్థాయి భారాన్ని అనుకరిస్తుంది. ఇది వాస్తవిక ఫ్లయిట్ తాలూకు గరిష్ఠ భారాని కన్నా ఎక్కువ ఉంటుంది. ఇది పేరాషూట్‌కు అదనపు డిజైన్ రక్షణ హంగును అమర్చడాన్ని సూచిస్తుంది.

ఈ పరీక్ష అధిక సామర్థ్యం కలిగిన రిబ్బన్ పేరాషూట్‌ను రూపకల్పన చేయడంలోనూ, నిర్మాణంలోనూ భారత్‌కు ఉన్న ప్రావీణ్యాన్ని నిరూపించింది. అంతరిక్ష, రక్షణ శాఖ కార్యక్రమాల కోసం ఉన్నత స్థాయి పరీక్షా సదుపాయాలనూ, ఉపకరణాలనూ, సాంకేతిక నైపుణ్యాన్నీ అందించడంలో టీబీఆర్‌ఎల్ అందిస్తున్న అపార సేవలను ఈ విజయం మరోసారి చాటి చెప్పింది.

గగన్‌యాన్ డ్రోగ్ పేరాషూట్ విజయవంతంగా పరీక్షించినందుకు రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీఓకూ, ఇస్రోకూ, పరిశ్రమ రంగానికీ అభినందనలను తెలిపారు. ఈ పరీక్ష ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను ముందుకు తీసుకుపోయే దిశలో మరో పెద్ద అడుగని ఆయన వర్ణించారు.

అర్హత స్థాయి లోడ్ టెస్టును విజయవంతంగా ము గించడంలో పాలుపంచుకున్న బృందాలను రక్షణ పరిశోధన, అభివృద్ధి విభాగం కార్యదర్శి, డీఆర్‌డీఓ అధ్యక్షుడైన డాక్టర్ సమీర్ వి. కామత్ కూడా అభినందించారు.

వైజాగ్‌లో మిలన్-2026ను ప్రారంభించిన రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: సముద్ర రంగంలో పెరుగుతున్న సంక్లిష్ట, పరస్పర అనుసంధానిత సవాళ్లను అన్ని దేశాలు సమర్థంగా ఎదుర్కోవాలనీ, ఇందుకోసం అన్ని దేశాలు పరస్పర గౌరవం ఇచ్చిపుచ్చుకునే స్ఫూర్తితో వ్యవహరించాలని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో మిలన్-2026ను ప్రారంభించిన ఆయన 74 దేశాల నావికా దళాల అధిపతులు, ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.

"అంతర్జాతీయ శాంతి స్థాపనలో నావికాదళాల పాత్ర కాలక్రమేణా పెరిగింది. గత కొన్ని దశాబ్దాలుగా విపరీతమైన ఆర్థిక వృద్ధి సాధ్యపడింది. ఇది అంతర్జాతీయ వాణిజ్యం, రవాణాలో భారీ వృద్ధికి దారితీసింది. జలసంధి, జల మార్గాల యాజమాన్యం విషయంగా పోటీ పెరిగింది. ఇది కొన్నిసార్లు ఉద్రిక్తతలకూ దారితీస్తున్నది. నీటి అడుగున గల వనరులపై, ముఖ్యంగా రేర్ ఎర్త్ ఖనిజాలపై అంతర్జాతీయంగా అన్ని దేశాల దృష్టి పెరగడం ఈ ఉద్రిక్తతకు కొత్త కోణాన్ని జోడిస్తోంది. అదనంగా ఆయా దేశాలు, ప్రాంతాలకు సాంప్రదాయిక ముప్పులు పైరసీ, సముద్ర ఉగ్రవాదం, అక్రమంగా చేపలు పట్టడం, అక్రమ రవాణా, సైబర్ దాడులు, కీలకమైన సరుకు రవాణా వ్యవస్థలను అడ్డుకోవడం వంటి కొత్త సవాళ్లతో ముడిపడి ఉన్నాయని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. వాతావరణ మార్పులు ప్రకృతి వైపరీత్యాలను తీవ్రతరం చేస్తున్నాయనీ... ఇవి మానవతా కార్యకలాపాలు, విపత్తు సహాయ కార్యకలాపాలు మరింత తరచుగా, తప్పనిసరిగా చేపట్టాల్సిన పరిస్థితిని కల్పిస్తున్నాయన్నారు. ఏ ఒక్క నావికాదళం... ఎంత సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ... ఈ సవాళ్లను ఒంటరిగా పరిష్కరించలేదనీ... సురక్షితమైన, మరింత భద్రత గల భవిష్యత్తును నిర్ధారించడానికి నావికాదళాల మధ్య మెరుగైన సహకారం అవసరమని ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.

అంతర్జాతీయ జలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ఐక్యరాజ్యసమితి సముద్ర చట్టాల సమావేశం (యూఎన్‌సీఎల్‌వోఎస్) అందించిన దృఢమైన విధాన ప్రణాళికను సమగ్ర ప్రపంచ నౌకా వాణిజ్య వ్యవస్థ ఏర్పాటు ద్వారా మరింత బలోపేతం చేయవచ్చని రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు. దేశాల మధ్య వివాద పరిష్కారం, శాంతియుత సహజీవనం కోసం యూఎన్‌సీఎల్‌వోఎస్ సమగ్రమైన, సమర్థమైన యంత్రాంగాన్ని అందిస్తుందన్నారు. సమగ్ర ప్రపంచ నౌకా వాణిజ్య వ్యవస్థ సమాచార భాగస్వామ్యాన్ని సులభతరం చేస్తుందనీ... కమ్యూనికేషన్ల సంబంధాలను పరిరక్షించడంతో పాటు ప్రపంచ స్థాయిలో జాతీయ సరిహద్దుల రక్షణ సహా సముద్ర సంబంధిత ఉగ్రవాదం వంటి నేర కార్యకలాపాలనూ అణిచివేస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని ప్రస్తావించిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్... మిలన్ వంటి వేదికలు వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఒక చోట చేర్చి, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించి, పరస్పర సావధ్యాలనూ పెంపొందించి, ఉమ్మడి సవాళ్లకు సమన్వయంతో కూడిన ప్రతిస్పందనలను సుసాధ్యం చేస్తాయని పేర్కొన్నారు. "మన ఓడలు కలిసి ప్రయాణించినప్పుడు, మన నావికులు కలిసి శిక్షణ పొందినప్పుడు, మన కమాండర్లు కలిసి చర్చించినప్పుడు, భౌగోళిక-రాజకీయాలను అధిగమించి, సహకారాత్మక ఆలోచనపై చర్చించడానికి ఒక అనుకూలమైన సమయాన్ని అందించే ఉమ్మడి అవగాహనను మనం నిర్మిస్తాం" అని ఆయన అన్నారు.

ఈ సహకారం అవసరాన్ని భారత్ చాలా కాలం కిందటే గుర్తించిందన్న రక్షణ మంత్రి... "ప్రాంతంలోని అందరికీ భద్రత, వృద్ధి" (సాగర్) దార్శనికతతో రూపొందించిన సముద్రాల పట్ల మన దేశపు విధానం "ప్రాంతాల అంతటా భద్రత, వృద్ధి కోసం పరస్పర, సమగ్ర పురోగతి" (మహాసాగర్) దార్శనికతగా పరిణామం చెందిందన్నారు. "సాగర్" అంటే సముద్రాల నుంచి "మహాసాగర్" అంటే మహాసముద్రాలకు సాగిన ఈ పరిణామం... ఈ ప్రాంతానికి చెందిన, విదేశీ భాగస్వాములతో కలిసి పనిచేయడం పట్ల భారత్ లోతైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.

దేశాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలను వివరించిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్... "మేం బహుపాక్షిక నిఘా, సమన్వయంతో కూడిన గస్తీని నిరంతరం కొనసాగిస్తున్నాం. మానవ సంబంధిత సంక్షోభాల సమయంలో మా దళాలు వేగంగా స్పందించాయి. తుఫానుల సమయాల్లో మేం అనేక ఉమ్మడి ప్రత్యేక ఆర్థిక మండలాల నిఘా, హైడ్రోగ్రాఫిక్ సహాయం, సహాయక మిషన్లలో పాలుపంచుకున్నాం" అని తెలిపారు. విశ్వసనీయమైన విశ్వ-మిత్ర (ప్రపంచ మిత్రునిగా)గా భారత్ ఈ ప్రాంతంలో నిర్మాణాత్మక, నమ్మదగిన బాగస్వామి పాత్రను పోషిస్తూనే ఉంటుందన్నారు. సమగ్ర నౌకా వాణిజ్య భద్రత, పరస్పర శ్రేయస్సు విడదీయరానివని... సారూప్య భావాలు కలిగిన దేశాల మధ్య సహకారం, పరస్పర నమ్మకం, భాగస్వామ్య నిబద్ధత ద్వారా మాత్రమే దీనిని సాధించవచ్చని ఆయన అన్నారు.

74 దేశాల భాగస్వామ్యంతో జరిగిన మిలన్-2026... విశ్వసనీయమైన, బాధ్యతాయుతమైన నౌకా వాణిజ్య భాగస్వామిగా ప్రపంచ నౌకా వాణిజ్య సమాజం భారత్ పట్ల ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని రక్షణ మంత్రి తెలిపారు. "మిలన్-2026 భాగస్వామ్య దేశాలు నావికాదళాల పరస్పర సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి... వృత్తిపరమైన అనుభవాలు, అభ్యాసాలను పంచుకోవడం ద్వారా వృత్తిపరమైన సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి... పరస్పర ప్రయోజనకరమైన బంధాలను అభివృద్ధి చేయడం ద్వారా స్నేహాలను మరింతగా విస్తరించుకోవడానికి ప్రయత్నిస్తుంది. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా అంతర్జాతీయ నియమాలు, నావిగేషన్ స్వేచ్ఛ ఆధారంగా అన్ని దేశాలకు సమానమైన హక్కులు, బాధ్యతలు గల సమగ్ర నౌకా వాణిజ్య వ్యవస్థను ఏర్పాటు చేయాలని మేం కోరుకుంటున్నాం" అని ఆయన అన్నారు.

అంతర్జాతీయ నౌకాదళాల సమీక్ష-2026 ప్రపంచ నౌకాదళాల మధ్య సద్భావన, వృత్తి నైపుణ్యం, పరస్పర గౌరవానికి స్పష్టమైన ప్రతీక అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వారి జెండాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఈ దేశాలన్నీ ఒకే సముద్ర భాషను మాట్లాడుతూ... ప్రపంచ వనరులను, ఆయా దేశాల జల సరిహద్దులను సురక్షితంగా, భద్రంగా, స్థిరంగా ఉంచడం పట్ల సమష్టి నిబద్ధతను ప్రదర్శిస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.

తన ప్రారంభ వ్యాఖ్యల్లో నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి ఈ మిలన్‌ను సముద్ర రంగ మహాకుంభ్‌తో పోల్చారు. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నౌకా వాణిజ్య రంగ నిపుణులంతా కలిసి సముద్రాలను సురక్షితంగా, భద్రంగా, అందరికీ అందు బాటులో ఉంచాలనే ఉమ్మడి నిబద్ధత, ఉద్దేశంతో ఏకమయ్యారని తెలిపారు. భారత్ వంటి నౌకా వాణిజ్య దేశం నేటి సముద్ర సవాళ్లు సంక్లిష్టమైనవి, పరస్పరం అనుసంధానితమైనవి, బహుళ దేశాలకు సంబంధించినవి స్పష్టంగా గుర్తించిందన్నారు. వీటిని పరస్పర సహకారం, భాగస్వామ్యం ద్వారా ఉత్తమంగా పరిష్కరించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

నౌకా వాణిజ్య వాతావరణానికి సంబంధించిన ఈ సంక్లిష్ట విధానం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మహాసాగర్ దార్శనికతతో ముడిపడి ఉందని నావికాదళ ప్రధానాధికారి పేర్కొన్నారు. భాగస్వామ్యం, సమష్టి బాధ్యత ఆధారంగా సమ్మిళిత, సహకార భావనలు కలగలసిన విధానం ఇది... భారత నౌకా వాణిజ్య శక్తిని స్పష్టం చేస్తూ భారత నావికాదళం ఈ సమ్మిళిత దార్శనికత మార్గ నిర్దేశంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. కలిసి పనిచేయడం ద్వారా భారత నావికాదళం... సమష్టి సామర్థ్యాన్ని పెంపొందించడానికి, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నౌకా వాణిజ్య సవాళ్లకు వ్యతిరేకంగా ఉమ్మడి సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

మిలన్-2026 సందర్భంగా నావికాదళాలు సంక్లిష్టమైన సముద్ర విన్యాసాలు, డ్రిల్స్, సాధనలు, వృత్తిపరమైన నైపుణ్యాలను పంచుకోవడం, అర్థవంతమైన చర్చల్లో పాల్గొంటాయని అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి తెలిపారు. పరస్పర అవగాహన, నమ్మకం, కలిసి పనిచేయడాన్ని మెరుగురుస్తూనే ఈ పరస్పర సంభాషణలు... అనుభవం, నైపుణ్యాలను పరస్పరం పంచుకోవడంలోనూ సహాయపడతాయని ఆయన అన్నారు. రక్షణ రంగ పరిశోధన-అభివృద్ధి విభాగం కార్యదర్శి, డీఆర్‌డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్, తూర్పు నావికాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, భారత నావికా దళ మాజీ అధిపతులు, నావి కాదళ అధిపతులు, మిత్ర దేశాల ప్రతినిధులు, భారత నావికాదళ సీనియర్ అధికారులు, నౌకల కమాండింగ్ అధికారులు, సభ్య దేశాల సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇది ఈ కార్యక్రమ దౌత్య, వ్యూహాత్మక ప్రాముఖ్యాన్ని స్పష్టం చేసింది.

మిలన్-2026 ఇప్పటివరకు జరిగిన భారత నౌకాదళ కార్యక్రమాల్లోనే అతిపెద్ద, అత్యంత సంక్లిష్టమైన ఎడిషన్లలో ఒకటిగా నిలుస్తుంది. ఇది 74 దేశాలకు చెందిన నావికాదళ నౌకలు, విమానాలు, వృత్తి నిపుణులైన ప్రతినిధులను ఒకచోట చేర్చింది. వృత్తిపరమైన సంబంధాలను మరింతగా పెంచుకోవడం, కార్యాచరణ అనుకూలతను మెరుగుపరచడం, పెరుగుతున్న పరస్పర అనుసంధాన భద్రతా వాతావరణంలో సమకాలీన నౌకా వాణిజ్య సవాళ్లపై భాగస్వామ్య అవగాహనను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ఈ మిలన్-2026 ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్దేశించిన 'ప్రాంతాల వ్యాప్తంగా భద్రత, వృద్ధి కోసం పరస్పర, సమగ్ర పురోగతి (మహాసాగర్)' దార్శనికతకు అనుగుణంగా ఉంది. సముద్ర వనరులు, సరిహద్దుల అంతటా శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును ప్రోత్సహించే దిశగా భారత్ అనుసరిస్తున్న చురుకైన విధానాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ కార్యక్రమాన్ని హార్బర్ దశ, సముద్ర దశ అను రెండు దశల్లో నిర్వహిస్తున్నారు. హార్బర్ దశ వృత్తిపరమైన పరస్పర సంభాషణలను బలోపేతం చేయడం, పరస్పర అవగాహనను పెంపొందించడం, సమగ్రమైన భాగస్వామ్య కార్యక్రమం ద్వారా సహకారాన్ని, ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడంపై దృష్టి సారిస్తుంది. ఈ దశలోని కీలక కార్యకలాపాల్లో అంతర్జాతీయ నౌకా వాణిజ్య సదస్సు, ఈ రంగంలోని నిపుణుల మధ్య చర్చలు, ద్వైపాక్షిక భాగస్వామ్యాలు, యువ అధికారుల మిలన్, సభ్య దేశాల నావికాదళాల మధ్య క్రాస్-డెక్ సందర్శనలు భాగంగా ఉన్నాయి. హార్బర్ దశలో ప్రీ-సెయిల్ ప్లానింగ్ సమావేశాలు, కార్యాచరణ-సాంకేతిక ప్రదర్శనలు, నగర-సాంస్కృతిక పర్యటనలు, క్రీడా కార్యక్రమాలు, మిలన్ సాంస్కృతిక సాయంత్రం వంటి కార్యక్రమాలు భాగంగా ఉన్నాయి. ఇవి ఈ కార్యక్రమాల్లో పాల్గొనే సిబ్బంది, ప్రతినిధి బృందాలకు కార్యాచరణ భాగస్వామ్యానికి మించి అర్థవంతమైన సంభాషణ అవకాశాలను అందిస్తాయి.

సముద్రంలో అధునాతన కార్యాచరణ ప్రక్రియల శ్రేణి సముద్ర దశలో భాగంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనే నౌకాదళాల మధ్య నౌకా వాణిజ్య సహకారం, పరస్పరం సామర్థ్యాలను పెంపొందించుకోవడం లక్ష్యంగా వీటిని రూపొందించారు. ఈ కార్యక్రమాల్లో నౌకా వాణిజ్య భద్రతా కార్యకలాపాలు, వ్యూహాత్మక విన్యాసాలు, కమ్యూనికేషన్ ప్రక్రియలు భాగంగా ఉంటాయి. ఇవి పరస్పర విశ్వాసం, కార్యాచరణ సహోత్తేజాన్ని, సామూహిక సంసిద్ధతను బలోపేతం చేస్తాయి. మిలన్-2026 ద్వారా సహకారాత్మక నౌకా వాణిజ్య భాగస్వామ్యం, సామూహిక భద్రత- నియమాల ఆధారిత సమగ్ర నౌకా వాణిజ్య వ్యవస్థను ప్రోత్సహించడం పట్ల తన నిబద్ధతను భారత నావికాదళం బలోపేతం చేస్తుంది. హిందూ మహాసముద్ర ప్రాంతంతో పాటు మిగతా ప్రాంతాలకు భారత్ నమ్మకమైన భాగస్వామిగా, నికర భద్రతా ప్రదాతగా తన పాత్రను పునరుద్ఘాటిస్తుంది.

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ప్యాక్స్ సిలికా ఒప్పందంపై భారత్ సంతకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: అమెరికాకు చెందిన ప్యాక్స్ సిలికా(ఖజీలీ ఞాతిశ్రీతిఞజీ)తో ఇవాళ భారత్ ఒప్పందం కుదుర్చుకున్నది. ప్యాక్స్ సిలికా డిక్లరేషన్‌పై రెండు దేశాలు సంతకాలు చేశాయి. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో రెండు దేశాలు ఈ వ్యూహాత్మక ఒప్పందంపై సంతకాలు చేశాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, అమెరికా ప్రతినిధి సెర్గియో గోర్ సమక్షంలో ఈ డిక్లరేషన్‌పై సంతకం చేశారు. అమెరికా ఆర్థిక వ్యవహారాల మంత్రి జాకబ్ హెల్‌బర్గ్ కూడా పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌పై నమ్మకం కలిగే రీతిలో ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారని, మన ఐటీ సామర్థ్యాన్ని, ట్యాలెంట్‌ను ప్రపంచ దేశాలు విశ్వసిస్తున్నాయని, మన విదేశీ విధానం కూడా అందరిలో నమ్మకం కలిగిస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు.

నమీకండక్టర్ల సరఫరా, ఉత్పత్తి, చిప్ డిజైన్ అన్నీ ప్యాక్స్ సిలికాలో భాగస్వామ్యం అవుతాయని మంత్రి అన్నారు. భారతీయ ఇంజినీర్లు అడ్వాన్స్‌డ్ నానోమీటర్ చిప్‌లను డిజైన్ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ల పరిశ్రమలకు సుమారు పది లక్షల మంది నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్ అవసరం ఉంటుందన్నారు. అయితే ఆ స్థాయికి అవసరమైన వర్క్‌ఫోర్స్‌ను ఇండియా అంప్యాక్స్ సిలికా గ్రూపును గత ఏడాది డిసెంబర్‌లో అమెరికా లాంచ్ చేసింది. దీంట్లో కొన్ని కీలకమైన టెక్నాలజీ భాగస్వామ్యులు ఉన్నారు. ప్యాక్స్ సిలికా బృందంలో జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, నెదర్లాండ్స్, యూకే, ఇజ్రాయిల్, యూఏఈ, ఆస్ట్రేలియా దేశాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన, ఇన్నోవేటివ్ సిలికాన్, కృత్రిమ మేధ వ్యవస్థను రూపొందించే ఉద్దేశంతో ప్యాక్స్ సిలికా మొదలుపెట్టారు.

పీఎం - సేతు పథకం కింద కాన్పూర్‌లో ఏరోనాటిక్స్‌లో ఇండియా, ఫ్రాన్స్ నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రకటించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ లో ఉన్న నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఎస్ఐటీ) లో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఇన్ ఏరోనాటిక్స్ అండ్ డిఫెన్స్' ఏర్పాటును ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పరిశ్రమల ఏర్పాటు మంత్రిత్వ శాఖ (ఎంఎస్డీఈ) పరిధిలోని పీఎం - సేతు (ప్రధానమంత్రి స్కిల్లింగ్, ఎంప్లాయయాబిలిటీ ట్రాన్స్ఫార్మేషన్ త్రూ అప్ గ్రేడెడ్ ఐటిఐఎస్) పథకం కింద, ఫ్రెంచ్ రిపబ్లిక్ ప్రభుత్వ సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

భారత్, ఫ్రాన్స్ మధ్య 'ఇన్నోవేషన్ ఇయర్' (ఆవిష్కరణల సంవత్సరం), ఏరోనాటిక్స్‌లో నైపుణ్యం కోసం జాతీయ ప్రతిభా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడితో కలిసి నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ప్రధానమంత్రి ఈ ప్రకటన చేశారు.

కాన్పూర్‌లో ప్రతిపాదిత విమానయాన జాతీయ ప్రతిభా కేంద్రం (నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏరోనాటిక్స్) ఎంఆర్ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్), విమానాశ్రయ నిర్వహణ, రక్షణ తయారీ, వాటికి సంబంధించిన రంగాలలో అత్యాధునిక నైపుణ్య శిక్షణపై దృష్టి సారిస్తుంది. భారత్ లో వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, రక్షణ రంగాలకు అండగా నిలుస్తూ, విమానయాన నైపుణ్య శిక్షణలో దేశ సామర్థ్యాన్ని బలోపేతం చేసే ఒక ప్రపంచ స్థాయి సంస్థగా ఇది రూపొందనుంది.

కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పరిశ్రమల ఏర్పాటు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌదరి మాట్లాడుతూ, "దూర దృష్టితో కూడిన ప్రధానమంత్రి నాయకత్వంలో, పీఎం - సేతు పథకం భారతదేశంలోని ఐటిఐ వ్యవస్థ భవిష్యత్తును పునర్నిర్వచిస్తోంది. కాన్పూర్‌లోని ఈ విమానయాన జాతీయ ప్రతిభా కేంద్రం ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన ఏవియేషన్ నిపుణులను తయారు చేయడమే కాకుండా, అభివృద్ధి చెందుతున్న, అత్యాధునిక సాంకేతిక రంగాలలో ఫ్రాన్స్‌తో భారతదేశానికి ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ చొరవ, మన నైపుణ్యాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, వృత్తిపరమైన చలనశీలతను పెంపొందించడం, ఏరోనాటిక్స్, రక్షణ, అధునాతన తయారీ రంగాలలో వస్తున్న కొత్త అవకాశాల కోసం మన యువతను సిద్ధం చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

పీఎం - సేతు పథకం పథకం కింద ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన ఆసక్తి వ్యక్తీకరణ లేఖను భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పరిశ్రమల ఏర్పాటు మంత్రిత్వ శాఖ, ఫ్రెంచ్ రిపబ్లిక్ ప్రభుత్వ ప్రతినిధులు పరస్పరం అందుకున్నారు. నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యా శిక్షణ రంగాలలో 2025లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ఆధారంగా రూపొందించిన ఈ ఆసక్తి వ్యక్తీకరణ పత్రం భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుంది.

ఉమ్మడిగా పాఠ్యప్రణాళిక రూపకల్పన, శిక్షకులకు శిక్షణ కార్యక్రమాలు, ఎప్పటికప్పుడు కార్యక్రమాలపై ఉమ్మడి సమీక్షలు నిర్వహించడం, ఇరు దేశాల మధ్య విద్యార్థులు, నిపుణుల మార్పిడి, భాషా శిక్షణ గమ్యస్థాన మార్గాల అభివృద్ధి, ఫ్రెంచ్ భాషా శిక్షణ ఇవ్వడం ద్వారా భారతీయులకు అంతర్జాతీయంగా (ముఖ్యంగా ఫ్రాన్స్‌లో) ఉద్యోగ అవకాశాలు సులభతరం చేయడం ఈ ప్రతిపాదిత భాగస్వామ్యంలోని ప్రధానాంశాలు. ఈ చొరవ కింద నిర్దేశిత కార్యకలాపాలను నియంత్రించే ఒక నిర్దిష్ట ఒప్పందం అమలులోకి వచ్చే వరకు, ఉభయ దేశాల ఉద్దేశాలను తెలియజేసే ఒక అధికారిక రికార్డుగా ఈ ఆసక్తి వ్యక్తీకరణ లేఖ పనిచేస్తుంది.

విమానయాన రంగంలో భారత-ఫ్రాన్స్ విమానయాన జాతీ

తెలుగు భాషా సంస్కృతులను పరిరక్షించాలి

ఫిబ్రవరి 21... అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ఒక సమాజం యొక్క సంపూర్ణ జీవన విధానమే ఆ సమాజపు సంస్కృతి. సంస్కృతి అంటే సంస్కరించినది అని అర్థం. ఆ సమాజంలో పాటించే ఆచారాలు, పద్ధతులు, సంప్రదాయాలు, వస్త్రధారణ, భాష, మతం, ఆటలు, విశ్వాసాలు, కళలు, జీవన విధానం, అన్నీ సంస్కృతిలోని భాగాలే.

తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు వేలాది ఏళ్ల చరిత్ర ఉంది. ప్రాచీన అర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు ఆలవాలమైన భారతా వనిలోతెలుగు సంస్కృతికి విడదీయరానిది బంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు సంస్కృతిలో భాగమై నానాటికీ అనాదరణకు గురవుతున్న తెలుగు భాష పునర్ వైభవానికి కృషి సల్పాల్సిన సమయం ఆనన్నవైంది. విదేశాల్లో తెలుగు వికాసానికి ఎనలేని కృషి జరుగుతుంటే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది.

బతుకు తెరువు కోసం ఆంధ్ర ప్రాంతం నుంచి మారిషస్ కు వెళ్ళిన వ్యవ సాయ కూలీలు 185 సంవత్స రాలుగా తమ మాతృభాష అయిన తెలుగు భాషను పరిరక్షిస్తూనే ఉన్నారు. 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగు వాళ్ల ఉండగా... తమ వారసులకు, భావితరాల వారికి, తెలుగు భాషలో సాధికారిక కతను సాధించి పెట్టేందుకు కృత నిశ్చయంతో, తెలుగు భాషా మాధ్యమంలో పాఠశాలలు నిర్వహింప చేసుకుంటూ తమ పిల్లల్ని తమ మాతృభాషలోనే చదివించడం గొప్పలలో కెల్లా గొప్ప. అక్కడ తెలుగు వారికోసం చాలా సంస్థలు ఉన్నాయి. ఉత్సవాల్లో అందరూ తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేస్తారు. మారిషస్ అధికారిక టీవీ చానెల్లో కూడా వారానికి ఒక తెలుగు సినిమా వేస్తారు. డీడీ యాదగిరి చానెల్ మారిషస్‌లో వస్తుంది.

ప్రాథమిక స్థాయి నుంచి విశ్వ విద్యాలయ స్థాయి వరకూ తెలుగు నేర్చుకునే అవకాశాలు ఉన్నాయి. మారిషస్ యూనివర్శిటీలో తెలుగులో డిప్లొమా, డిగ్రీ కోర్సులు ఉన్నాయి. అంతే కాకుండా, మారిషస్ తెలుగు మహా సభ, తెలుగు సాంస్కృతిక కళా నిలయం, తెలుగు సాంస్కృతిక నిలయం, తెలుగు భాషా సంఘం వంటి సంస్థలు అక్కడ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయి.

ఆస్ట్రేలియాలో తెలుగు భాషా వికాసం కోసం చాలాకాలంగా అనేక సాహిత్య, సాంస్కృతిక సంస్థలు కృషి చేస్తూ భావి తరాలకు బాటలు వేస్తున్నాయి. 'తెలుగు మల్లి' సాహిత్య మాసపత్రిక, 'భువన విజయం' వంటి సాంస్కృతిక సంస్థలు ఈ క్రమంలో తెలుగు ప్రజల అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి.

తెలుగు భాషకు ఆస్ట్రేలియాలో అరుదైన గౌరవం లభించింది. అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక ఆదేశాలిచ్చింది. దీంతో ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో ఇకపై పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలిగింది. ఇందుకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్, సిడ్నీ, విక్టోరియా, న్యూసౌత్ వేల్స్, క్వీన్స్‌లాండ్, సౌత్ ఆస్ట్రేలియా మొదలైన రాష్ట్రాల్లోని తెలుగు వారి పిల్లలకు ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు తెలుగు ఐచ్ఛికంగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో చదువుకొనే అవకాశం కలగనుంది. ఆస్ట్రేలియా "తెలుగు సమాఖ్య, తెలుగుమల్లి, భువనవిజయం" వంటి సాంస్కృతిక సంస్థలు,16 ఏళ్లు కృషి చేసి విజయం సాధించాయి.

అమెరికాలో మన తెలుగు భాషకు గౌరవం దక్కింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో ప్రజలకు సమాచారం అందించేందుకు అధికారిక భాషగా తెలుగు భాషను గుర్తించింది. యూ ఎస్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ స్టడీస్ ఇటీవలి అధ్యయనం తెలుగును యుఎస్ లో వేగంగా అభివృద్ధి చెందుతున్న భాషగా చూపిస్తుంది, ఇది గత ఏడు సంవత్సరాలలో 86% పెరిగింది. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 3 న జరగగా, ఆ ఎన్నికల్లో ఓటరు బ్యాలెట్ పేపర్‌లోని అధికారిక భాషల జాబితాలో తెలుగు భాష కూడా చేర్చారు.

ఇటీవలే సద్గురు ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్, వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, సాంస్కృతిక కళాసారథి సింగపూర్ సంయుక్త ఆధ్వర్యంలో తానా, వంగూరి ఫౌండేషన్, యునైటెడ్ కింగ్డమ్ తెలుగు అసోసియేషన్, సీపీ బ్రౌన్ తెలుగు సమాఖ్య (లండన్), దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక, తెలుగు మల్లి ఆస్ట్రేలియా, తెలుగు అసోసియేషన్ సిడ్నీ, న్యూజిలాండ్ తెలుగు అసోసియేషన్, హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య, వేగేశ్న ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో కళాప్రపూర్ణ, పద్మభూషణ్, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత దేవులపల్లి కృష్ణశాస్త్రి 123వ జయంతి సందర్భంగా 'మొట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్య సమ్మేళనం' అత్యంత వైభవంగా నిర్వహించారు. 2020 నవంబర్ 1 ఆదివారం రోజున 12 గంటలపాటు నిర్విరామంగా ఈ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించ బడింది. అంతే కాదు...మొట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్య సమ్మేళనం' కార్యక్రమానికి.. 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్'లో గౌరవ స్థానం దక్కింది. 12 గంటల ఈ నిర్విరామ సంగీత కార్యక్రమాన్ని వేలాది మంది వీక్షించి, ఆనందించడం సంగీత చరిత్రలో ఒక చెరిగిపోని సంఘటన.

ఇదివరలో, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరితో కలిసి ఒక ఫెస్టివల్ జరపాలనే ఆలోచనతో సౌందర్య లహరి పేరిట అమెరికా జయహో భారతీయం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నిశ్చయించి, తానా సంస్థ మహిళా కోఆర్డినేటర్ తూనుగుంట్ల శిరీష, జిజ్ఞాస అధినేత భార్గవ్ సాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ మాజీ సంచాలకులు డాక్టర్ డి విజయభాస్కర్, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు లతో సంప్రదించి సౌందర్యల హరి కార్యక్రమాన్ని ప్రపంచ తెలుగు సాంస్కృతిక మహోత్సవంగా మార్చి ప్రణాళిక రూపొందించారు.

ప్రపంచ తెలుగు సాంస్కృతి మహోత్సవం లో దాదాపు 45 దేశాల నుంచి 64 తెలుగు సంఘాలు ఒకే తాటి పైకి వచ్చాయి. తెలుగు చరిత్ర లో కనీవినీ ఎరుగని రికార్డ్ అది. జయహో భారతీయం-భారతదేశం, జిజ్ఞాస భారతదేశం తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, ఫ్రాన్స్ తెలుగు అసోసియేషన్, సౌత్ ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ, జర్మనీ తెలుగు అసోసియేషన్, సింగపూర్ తెలుగు సమాజం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్, బహరేన్ తెలుగు కళాపరిషత్, తెలుగు వెలుగు జర్మనీ, డెన్మార్క్ తెలుగు అసోసియేషన్, తెలుగుఅసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా, సింగపూర్ తెలుగు కమిటీ, చైనా తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ కెన్ బెర్రా, కామన్ అసోసియేషన్ ఆఫ్ చైనా, యునైటెడ్ తెలుగు అసోసియేషన్ ఫోరమ్ ? కువైట్, తెలుగు కళా సమితి కువైట్, ఆస్ట్రేలియా తెలుగు సమితి, ఆస్ట్రేలియా తెలంగాణ స్టేట్ అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సిడ్నీ, సౌదీ తెలుగు అసోసియేషన్, సౌత్ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, తెలుగు కల్చరల్ సొసైటీ నార్త్రెన్-ఐర్లాండ్, తెలుగు కళా సమితి బహరెయిన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇజ్లాండ్ - న్యూజి ల్యాండ్, తెలుగు బ్యాడ్మింటన్ క్లబ్ ఆఫ్ కాంటెంబరి - న్యూజి ల్యాండ్, తెలుగు కళా సమితి - ఓమాన్, దుబాయ్ తెలుగు అసోసియేషన్, ఖత్తర్ తెలుగు అసోసియేషన్, నార్వే తెలుగు అసోసియేషన్, అమెరికా తెలుగు మహిళ సంఘం లతో పాటు ఆయా ఆయా దేశాలలో వివిధ రాష్ట్రాల తెలుగు అసోసియేషన్స్ భాగస్వామ్యం అయ్యాయి.

తెలుగు భాషను నికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402 లోనే ప్రశంసించారు. మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమ రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతి ంచడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు.

ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది.

తెలుగు ప్రజలు తమ మాతృభాషను కాపాడుకుంటూ ప్రపంచమంతా విస్తరించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారు 15 కోట్ల దాకా ఉంటారని ఒక అంచనా. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 9 కోట్ల మంది (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఎక్కువగా) తెలుగు మాట్లాడేవారు ఉన్నారు.

వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. అజంతాలతో ఉండటం వలన ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని సంబోధించబడిన, అద్భుత భాష అంతరించి పోకుండా మరల జవసత్వాలని అంది ంచాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

-రామ కిష్టయ్య
సంగన భట్ల,
9440595494

ఇటీవల తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(TUWJ)రంగారెడ్డి జిల్లా శాఖ మీడియా డైరీ-2026 ని ఆవిష్కరించిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గారు. చిత్రంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, పలువురు జర్నలిస్టులు

తెలంగాణ అవుట్ డోర్ మీడియాకు న్యాయం చేయాలి

-తెలంగాణ అవుట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ జిహెచ్ ఎంసి కార్యాలయం ముట్టడి

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ అవుట్ డోర్ మీడియాకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ అవుట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టాటా) ఆధ్వర్యంలో శుక్రవారం ఉఊఓఅ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపల్ శాఖ ముఖ్యమంత్రి దగ్గర ఉండటంతో మా అసోసియేషన్ కు గత 2 సంవత్సరాల నుండి అప్పోయింట్మెంట్ లేక ఇబ్బంది పడుతున్నాం మా సమస్యలు పరిష్కరించడానికి అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వస్తుంది, ఇదిచాలా మంచి విషయం కానీ ఈ పాలసీ వల్ల ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న 450 కంపెనీలు రోడ్ మీద పడేసి ఒక మూడు కంపెనీ లకు మాత్రమే వ్యాపార అవకాశాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ బిల్డింగ్ పైన ఇప్పుడు ఉన్న వేలాది హోర్డింగ్స్ (ఖీనీనీట బినీజూ) తీసేసి కొంతమందికే 2,3 కంపెనీలు మాత్రమే వ్యాపారం చేసుకొనే పరిస్థితి కల్పిస్తున్నారు అని వాపోయారు. ఇక్కడ ప్రైవేట్ భవనాల మీద మరియు ప్రైవేట్ భూముల్లో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పన్నులు చెల్లించే వాటిని తొలగించి, ప్రభుత్వ భూముల్లో ఖీ అండ్ ః రోడ్ల మీద ఎలాంటి పన్నులు లేకుండా 2 లేదా 3 ఏజెన్సీ లను ప్రభుత్వం సమర్థిస్తున్నట్లు ఆ పాలసీ వస్తుంది వాఎరు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొంతమంది కోసం ఊ ఔనీ. 68 తీసుకొచ్చి సిటీని వాళ్లకు సంబంధించిన వారికి కట్టబెట్టారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోంది అనిపిస్తుంది.. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వళ్ళ రాష్ట్రంలో షుమారు 450 ఏజెన్సీలు 50 వేల కుటుంబాలు రోడ్ న పడతాయి, రాష్ట్రంలో ప్రత్యేకంగా హైదరాబాద్ లో 1927 నుండే అవుట్ డోర్ హోర్డింగ్ లు ఉండేవి. అలాగే ఇప్పుడు కూడా మన దేశంలో అన్ని రాజధానుల్లో ప్రైవేట్ బిల్డింగ్స్ పైన హోర్డింగ్స్ ఉన్నాయి, దయచేసి అనుమతి ఇస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని వారు విజ్ఞప్తి చేసారు. ఇక నైనా ప్రభుత్వం మధ్యవర్తుల మాటలని మరియు ఒక మూడు ఏజెన్సీల మాటలని వక్కన పెట్టి అందరికీ ఆమోదయోగ్యమైన పాలసీని తీసుకొచ్చి మమ్మల్ని ఆదుకోవాలి అని వారు ముఖ్యమంత్రి ని కోరారు.

కర్రీ గుట్టలో తక్షణమే కూంబింగ్ నిలిపి వేయాలి

సీపీఐ (ఎమ్ ఎల్) చంద్ర పుల్లా రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కర్రీ గుట్టలో క్యూబింగ్ చర్యలు తక్షణమే నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వన్నీ సీపీఐ (ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు. మావోయిస్టులు చర్చలకు వచ్చేందుకు మార్గం సుగమం చేయాలని కోరారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు మావోయిస్టులు సైతం జనజీవన స్రవంతిలో ప్రభుత్వం పిలుస్తూ మరోవైపు సాయుధ బలగాలతో క్యూబింగ్ నిలిపి వేయకుండా ఎన్కౌంటర్ లకు పాల్పడడం అంటే బీజేపీ ప్రభుత్వం ద్వంద నీతిని పాటిస్తుంది, అడవిలో లక్షల కోట్ల రూపాయల ఖనిజ సంపద కోసం, మహా రాష్ట్ర, చెట్టిస్గడ్, జార్కండ్, లొ లక్ష లాది చెట్లు నరికి వేయటం నిలిపి వేయాలని సూచించారు, ఒక దగ్గర చెట్టును తొలించాలంటే మరో ప్రాంతంలో కొత్త మొక్కలు నాటే లా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ట్రై బ్యూ నల్ తీర్పును అడ్డం పెట్టుకొని ఈ చేర్యాల కు పాల్పడడం పై మండి పడ్డారు, అడివిలో ప్రకృతి సహజంగా పెరిగిన చెట్లను కొట్టేసి, వేరే ప్రాంతంలో ఈ న్నీ చెట్లు పెంచడం సాధ్యమా అని ప్రశ్నిం చారు, కార్పొరేట్ కంపెనీలకు ఖనిజ సంపద ను అప్పగించడం కోసం బీజేపీ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుందని విమ ర్శించా రు. మావోయిస్టు పేర్లతో మానవ హ న నానికి పాల్పడడం ,మాన వత్వ నీ కే మచ్చ అని పేర్కొ న్నా రు, విశాల దృక్పథంతో అలో చించి అడవుల నుండి సాయుధ బల గాలను వెన్నకి రప్పించి, కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టులతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వం న్నీ సీపీఐ(ఎమ్ ఎల్) చందు పుల్లా రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.

భవన్స్ న్యూ సైన్స్ కాలేజీ లో రెండు రోజులపాటు వైభవంగా వాణిజ్య ఉత్సవం

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (ఎక్స్ ప్రెస్ న్యూస్); భవన్స్ న్యూ సైన్స్ కాలేజ్ 2026 ఫిబ్రవరి 18 మరియు 20 తేదీలలో రెండు రోజుల వాణిజ్య ఉత్సవం, వాణిజ్య దీపిక 2026ను నిర్వహించింది. "వాణిజ్యంలో డిజిటలైజేషన్‌ను మార్చడం: కృత్రిమ మేధస్సు ప్రభావం'' అనే అంశంపై కేంద్రీకృతమైన ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో వాణిజ్య శాఖ ఎంతో ఉత్సాహంగా మరియు వైభవంగా నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక ఉత్సవం వాణిజ్య రంగంలో కృత్రిమ మేధస్సు యొక్క పరివర్తన పాత్రను అన్వేషించడంపై దృష్టి సారించింది మరియు డిజిటలైజేషన్‌లో సమకాలీన పరిణామాలను హైలైట్ చేసింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయ ముఖ్య అతిథిగా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఎఐఎ) సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు ఆర్. వెంకటరమణ హాజరయ్యారు. గౌరవ అతిథిగా, ఎస్. రాధాకృష్ణన్, ంఎ-ఆధారిత యుగంలో వాణిజ్య భవిష్యత్తుపై అంతర్దృష్టితో కూడిన ఆలోచనలతో సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గౌరవనీయ ప్రిన్సిపాల్ డాక్టర్. పేరాల కృష్ణారావు అధ్యక్షత వహించారు, ఆయన ప్రేరణాత్మక ప్రసంగం వాణిజ్య విద్యార్థులలో డిజిటల్ నైపుణ్యాలు మరియు ఆవిష్కరణల ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. చైర్మన్ డాక్టర్. ఎస్. జైకిషన్, సాంకేతిక పురోగతి మరియు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ వ్యాపార ధోరణులకు అనుగుణంగా విద్యార్థులను ప్రోత్సహించారు. సలహాదారు డాక్టర్ వై. అశోక్, ఫైనాన్స్, అకౌంటింగ్, టాక్సేషన్ మరియు బిజినెస్ అనలిటిక్స్ లలో కృత్రిమ మేధస్సు యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని హైలైట్ చేశారు. ముఖ్య అతిథి ఆర్. వెంకటరమణ తన ముఖ్య ప్రసంగంలో, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ కార్పొరేట్ పాలన, సమ్మతి నిర్వహణ మరియు ఆర్థిక వ్యవస్థలను ఎలా విప్లవాత్మకంగా మారుస్తుందో వివరించారు. గౌరవ అతిథి ఎస్. రాధాకృష్ణన్ డైనమిక్ కామర్స్ ల్యాండ్‌స్కేప్‌లో పోటీతత్వాన్ని కొనసాగించడానికి డిజిటల్ సామర్థ్యాలతో తమను తాము సన్నద్ధం చేసుకోవడానికి విద్యార్థులను ప్రేరేపించారు. ఈ ఫెస్ట్‌లో భాగంగా, క్విజ్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు (ఖఖ), రంగోలి మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలు వంటి అనేక ఆకర్షణీయమైన పోటీలు నిర్వహించబడ్డాయి, అన్నీ డిజిటల్ పరివర్తన మరియు వాణిజ్యంలో ంఎ అనే ఇతివృత్తంతో అనుసంధానించబడ్డాయి. విద్యార్థులు తమ విశ్లేషణాత్మక మరియు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించి అద్భుతమైన సృజనాత్మకత మరియు ఉత్సాహంతో పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలకు ప్రముఖులు బహుమతులు మరియు సర్టిఫికె ట్లను అందజేశా రు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు చురుకైన భాగస్వా మ్యంతో, దీని గొప్ప విజయానికి దోహదపడింది. ఈ ఫెస్ట్‌ను ప్రోగ్రామ్ కన్వీనర్ శ్రీమతి కె. అర్చన మరియు సహ-కన్వీనర్ శ్రీమతి ఎ. మాధవి మార్గ దర్శకత్వంలో సమర్థవంతంగా నిర్వహించారు, వాణిజ్య శాఖలోని అన్ని అధ్యాపక సభ్యుల అంకిత భావ కృషితో పాటు. వాణిజ్య దీపిక 2026 అద్భుతంగా ముగిసింది, విద్యార్థులు వాణిజ్య రంగంలో డిజిటల్ పరివర్తన మరియు ఆవిష్కరణ లను స్వీకరించడానికి ప్రేరణనిచ్చింది.

ఘనంగా "భూపతి చంద్ర " స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ - 2026

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (నేటినిజం ప్రతినిధి):తెలుగు కథానికాలలో రచయితలకు పరిశోధన, పరిశీలన ఉండాలని, అప్పుడు సరికొత్త కథలు వస్తాయని కేంద్ర సాహిత్య అకాడమీ, తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ సి మృణాళిని పేర్కొన్నారు.

గురువారం హైదరాబాద్ అబిడ్స్, బొగ్గులకుంట లో తెలంగాణ కళా సారస్వత పరిషత్ లో "భూపతి చంద్ర " స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ - 2026 భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎమ్.ఎల్. కాంతారావు అధ్యక్షతన జరిగింది.

తెలుగు కథానికాలలో రచయితలకు పరిశోధన, పరిశీలన ఉండాలని, అప్పుడు సరికొత్త కథలు వస్తాయని కేంద్ర సాహిత్య అకాడమీ, తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ సి మృణాళిని పేర్కొన్నారు.

గురువారం జరిగిన "భూపతి చంద్ర " స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ - 2026 భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎమ్.ఎల్. కాంతారావు అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ సలహా మండలి కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని, విశిష్ట అతిథిగా ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే శ్రీనివాస్, గౌరవ అతిథిగా ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ ఖదీర్ బాబు, ఆత్మీయ అతిథిగా సాంస్కృతిక ప్రతినిధి, సినీ దర్శకులు బి. నరసింగ రావు హాజరయ్యారు.

భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎమ్.ఎల్.కాంతారావు గారు మాట్లాడుతూ... నాకు పూర్వ కవులు రాసిన కథానికలు అంటే ఇష్టం. తర్వాత రచయితలో కుటుంబరావు అంటే ఇష్టం. ఇంకా కన్యా శుల్కం రోజు చదువుతూనే ఉంటాను . అది చాలా మంది హాస్య రచన అంటారు. కానీ, అది అంతర్గతంగా ప్రవహిస్తున్న మహా వృక్షం లాంటిది. తర్వాత రాజారాం గారు 40 సంవత్సరాల క్రితం రాసిన వింత ప్రపంచం ఇష్టం. తను 1986 లో మాట్లాడటం జరిగింది. 40 సంవత్సరాల తర్వాత ఇప్పుడు మాట్లాడుతున్నాను.

మా తమ్ముళ్లు సలుగురు నన్ను మల్లెపువ్వులాగా చూసుకుంటున్నారు. అది నా తల్లిదండ్రుల ఆశీస్సులు. అది నా అదృష్టం. ఈ కథానికల పోటీల్లో ఎంపిక అయిన రచయితలకు నా అభివందనములు మరియు ధన్యవాదములు అని చెప్పారు.

సి. మృణాళిని మాట్లాడుతూ ఇప్పటికీ తెలుగు కథలలో ప్రమాణాలు కోల్పోకుండా ఉండడం గొప్ప విశేషం అన్నారు. స్వీయ అనుభవాల ద్వారానే కాకుండా కథా రచనలు కొత్తదనం రావాలనీ పేర్కొన్నారు. సమాజంలో సంస్కారం, అభిరుచి లోపించాయని, ఈ రెండిటిని భూపతి చంద్ర కుమారులు పూరిస్తున్నారని కొనియాడరు.

కె. శ్రీనివాస్ మాట్లాడుతూ 'భూపతి చంద్ర' కథ పోటీలు నిర్వహించడం, విజేతలకు బహుమతులు చేయడం తెలుగు సాహిత్యంలో కొత్త అనవాయతీ చేరిందన్నారు. తెలంగాణ కథానికలు చారిత్రకంగా తక్కువగా వచ్చాయన్నారు. నేటి సమాజానికి మేలుకొల్పే కథలు తెలుగు సాహిత్యంలో రావాలని సూచించారు.

మహమ్మద్ ఖదీర్ బాబు మాట్లాడుతూ గతంలో సున్ని తత్వం, ప్రేమ చాయా చిత్రాల్లో కనపడేవని, కానీ నేడు మొరటుతనం నుంచి కర్షషంగ మారుతున్నాయనీ అభిప్రాయపడ్డారు. సమాజాన్ని మేల్కొలిపే కథలు మరింతగా రావాలన్నారు.

బి. నరసింగ రావు మాట్లాడుతూ రచయితల ఊహాజనిత శక్తి కళలు , కథానికల సృష్టిలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. కథలు, నాటకాలు రాయడం, తన అన్న కాంతారావు నుంచే నేర్చుకున్నానని తెలిపారు.

సి ఎస్ రాంబాబు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో కథానికల పోటీల విజేతలకు సన్మానంతో పాటు మెమొంటోల్లను అతిథులు అందజేశారు. భూపతి చంద్ర స్మారక కథానికల పోటీలో ఎంపికై న కథానికలలో ప్రథమ బహుమతి సుంకోజ దేవేంద్ర చారి (అంతర్దానం)కి, ద్వితీయ బహుమతి పొత్తూరి సీతారామరాజు (పులి నెత్తుటి ముగ్గు)కు, తృతీయ బహుమతి పుప్పాల కృష్ణమూర్తి (కన్నీటి వసంతం)కి అందజేశారు. ప్రోత్సాహక పురస్కారాలను డాక్టర్ ఎం. సుగుణ రావు (ఒక కొడుకు తీర్పు), చొక్కర తాతారావు (ఇచ్చోటనే కద), మొయిద శ్రీనివాసరావు (అంబటి తట్ట), ఉయ్యూరు అనసూయ (రెండో కోణం), ఇంద్రగంటి మధుసూదనరావు (కర్టెన్) లకు ప్రదానం చేశారు

భూపతి చంద్ర" స్మారక కథానికల పోటీ నిర్వహణలో ఎర్. వేదకుమార్ మణికొండ గారి కట్టుబాటు మరియు అంకితభావంతో చేసిన కృషి నిజంగా సూక్ష్మంగా, ఆదర్శప్రాయంగా నిలిచింది. రచయితలు మరియు న్యాయనిర్ణేతలతో ఆయన సమర్థవంతమైన సమన్వయం, మూల్యాంకన ప్రక్రియపై జాగ్రత్తపూర్వక పర్యవేక్షణ, అలాగే పోటీని పద్ధతిగా నిర్వహించడం ద్వారా సంపూర్ణ పారదర్శకత మరియు ఉన్నత ప్రమాణాలు సాధ్యమయ్యాయి అని అధ్యక్షులు తెలిపారు.

కార్యక్రమానికి మణికొండ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు శుభాకాంక్షకులు సౌజన్యంగా హాజరయ్యారు. వారు తమ తాతయ్య చిరస్థాయి వారసత్వాన్ని స్మరించుకుని జరుపుకోవడానికి ఒకచోట కూడి చేరారు. ఈ